జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక :90 | పేజీలు 8 | వెల : 5 | శనివారం 27 డిసెంబర్ 2025






## విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేయాలి

**బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి**

**నిమ్మకూరు పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భువనేశ్వరి**

విజయవాడ విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్దపెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. శుక్రవారం నిమ్మకూరులో పర్యటించిన భువనమ్మ.. గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలన్నారు.

తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమోరీ అని.. ఇది తన తాత లక్ష్మయ్య ఊరు అని తెలిపారు. చిన్నపుడు సెలవులు వస్తె అమ్మ తమను నిమ్మకూరుకు పంపేదని... వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని చెప్పుకొచ్చారు. ఇక్కడ తన సోదరి శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు. సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని తెలిపారు. చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ఎన్నుకున్నారన్నారు.



## రాజకీయ ముసుగులో రౌడీయిజం

# సహించం

**రప్పారప్పా అంటూ జంతుబలులు..రక్తాభిషేకాలా**

**ఇలాంటి దుర్మార్గాలను సహించబోం**

**జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభంలో చంద్రబాబు**

తిరుపతి,డి: హత్య చేసే వారికి పోస్ట్‌మార్టం తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. శుక్రవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో చేసే నేరాలు అంగీకరించేది లేదన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హయాంలో మళ్ళీ రౌడీయిజం పెరిగిందని... అదే సరైనదని ఇంకా వాళ్ళు నమ్ముతున్నారని మండిపడ్డారు. రప్పా రప్పా... అని పోస్టర్‌లు వేసి బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు. జంతువులను బలి ఇచ్చి, ఆ రక్తంతో పోస్టర్‌పై రక్తాభిషేకం చేయడం చూశానని.. ఇష్టారాజ్యంగా చేస్తే, ఎవరినీ వదిలి పెట్టను అంటూ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు చెలరేగిపోతున్నారని.. దీన్ని అంగీకరించమని స్పష్టం చేశారు. అది ఆమోదయోగ్యం కాదన్నారు. కూటమి వాళ్ళు చేయరని.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంతా అప్రమత్తంగా ఉండాలని.. టీటీడీ, పోలీసులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. తిరుపతిని నేరాలు లేని సిటీగా చూడాలని... తిరుపతి ఒక ఫ్యూచర్ సిటీ అంటూ వెల్లడించారు. ఇక్కడ నోరు పారేసుకున్న, ఇష్టారాజ్యంగా చేసినా వదిలిపెట్టనని వార్న్ చేశారు. ఇక్కడే పుట్టిన తనకు, ఇక్కడి అన్ని విషయాలు తెలుసన్నారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఉండే ప్రాంతమని... ఈ ప్రాంత పవిత్రత కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఇక్కడ కుప్పిగంతులు వేయాలనుకున్నా వారి ఆటలు సాగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.



2లో..

## సైబర్ నేరాల్లో కీలక నిందితుడి అరెస్ట్

వేల సంఖ్యలో సిమ్ కార్డులు, కంప్యూటర్‌లు స్వాధీనం



2లో..

## పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం

నిందితుడు రవికుమార్ ఆస్తులపై హైకోర్టుకు ఎసిబి నివేదిక

పరకామణిలో జరిగిన చోరీ వ్యవహారంపై హైకోర్టులో ఈరోజు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు.



# మా అయ్య మొగోడు..

## తెలంగాణ తెచ్చిన మొనగాడు

- మా అయ్య పేరు బరాబర్ చెప్పకుంటా
- రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు
- దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో
- ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు
- ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి
- బిఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్

నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు.

2లో..



2లో..

## సాహస బాలలకు బాల పురస్కార్

# అవార్డులు

అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ముర్ము

# ఫోన్ ట్యాపింగ్ కేసులో

# సిట్ దూకుడు

ఆరా మస్తాన్ రెండోసారి విచారణ

సిట్ విచారణకు సహకరిస్తానని చెప్పిన మస్తాన్



2లో..

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు

హైదరాబాద్: కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కళ్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బ్జడెట్ సరిపోతుందా అని ప్రశ్నించారు. బ్యాగులు మోసి జైలుకెళ్లి.. పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు వేశారు. ఢిల్లీకి సంచులు మోసి పదవులు కాపాడుకుం టున్నాడని ఆరోపిం చారు.



మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎక్కడపోయాయని అడిగితే నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా అంటున్నాడని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమంటే నీ లాగుల తొండలు ఇడుస్తా అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లుపొల్లు తిడతానని స్పష్టం చేశారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి ఇష్టారీతిన మొరుగుతున్నాడని అన్నారు. అమ్మ గీతమ్మ రేవంత్ రెడ్డిని కట్టేయ్.. లేదంటే ఎవరినన్న కరిచేలా ఉన్నాడని విమర్శించారు. కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రాకుండా చేస్తానని రేవంత్ రెడ్డి శపథం చేస్తున్నాడని తెలిపారు. జనవరి 1 నుంచి మహిళలకు రూ.2500 ఇస్తానని శపథం చేయాలని రేవంత్ రెడ్డికి సూచించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే.. అనిల్ రెడ్డి పార్టీలో చేరినప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని అరికెపూడి గాంధీకి సవాలు విసిరారు. ఎమ్మెల్యే పేరులో గాంధీ మాత్రమే ఉందని.. కానీ చేసేది భూకబ్జాలు అని విమర్శించారు. అల్విన్ కాలనీలో సమావేశం పెడతామంటే ఫంక్షన్ హాలు యజమాని బెదిరించాడని తెలిపారు. హైదరాబాద్ చరిత్రలో ఎవరితో సంబంధం లేకుండా బీఆర్ఎస్‌కు జీహెచ్ఎంసీ కార్పొరేషన్‌ను అప్పజెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని 23 ఎమ్మెల్యేలను గెలిపించారని అన్నారు. హైదరాబాద్ వాసులందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌కు పట్టం కట్టారని తెలిపారు. 40శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సరైన నాయకులకు అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. స్థానిక నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో కొట్లాడి పనులు చేయిస్తామని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు గెలిస్తే కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేస్తారంటా అని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌ను ఎన్ని ముక్కలు చేసినా ఓట్లు వేసేది ప్రజలే అని అన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు భూకబ్జాలు చేస్తున్నాడని కేటీఆర్ అన్నారు. మంత్రి కొడుకుపై కేసు పెట్టిన అబీబుల్లాఖాన్‌ను బదిలీ చేశారని తెలిపారు. గన్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కూతురే స్వయంగా చెప్పిందని గుర్తుచేశారు.

# సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

**అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ముర్ము**

న్యూఢిల్లీ: న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు. ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది.కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరఫున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరఫున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో భాగంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, 'ఆరా' పోల్ స్టాటజీస్ సంస్థ వ్యవస్థాపకుడు ఆరా మస్తాన్‌ను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక దర్యాప్తు బృందం శుక్రవారం విచారించింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన నూతన సిట్ ఈ విచారణ ప్రారంభించింది. ఈ విచారణ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే రెండు సార్లు పోలీసులు ఆరా మస్తాన్‌ను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈసారి విచారణలో భాగంగా ఆయన గతంలో ఇచ్చిన స్టేట్‌మెంట్లను తిరిగి పరిశీలించి, కన్ఫర్మేషన్ కోసం అదే ప్రశ్నలను మరోసారి అడిగినట్లు తెలుస్తోంది. సిట్ అధికారులు 2020 సంవత్సరం నుంచి ఆరా మస్తాన్ వివిధ కీలక రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో మాట్లాడిన ఫోన్ కాల్స్ రికార్డింగ్స్‌ను సమగ్రంగా పరిశీలించారు. ఈ కాల్ డేటా ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందా? జరిగితే ఎవరి ఆదేశాల మేరకు జరిగింది? అనే అంశాలపై సిట్ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం.

సిట్ అధికారుల విచారణ అనంతరం ఆరా మస్తాన్ మీడియాతో మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ తనను ఈరోజు విచారణకు రావాలని పిలిచిందని అన్నారు. అధికారుల పిలుపు మేరకే తాను హాజరయ్యానని తెలిపారు. గతంలో అడిగిన ప్రశ్నలనే మరోసారి అడిగి, తన వాంగ్మూలాన్ని నిర్ధారించు కున్నారని వెల్లడించారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను స్పష్టమైన సమాధానాలు ఇచ్చానని చెప్పుకొచ్చారు. తన ఫోన్ ట్యాపింగ్ 2020 సంవత్సరం నుంచే జరుగుతోందన్న అనుమానం ఉందని తెలిపారు. అప్పటి నుంచి తన కాల్స్, కమ్యూనికేషన్‌పై నిఘా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని విచారణలో సిట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిందని ఆరా మస్తాన్ అభిప్రాయపడ్డారు. గతంతో పోలిస్తే ఇప్పుడు విచారణ మరింత సమగ్రంగా, స్పష్టంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. నూతన సిట్ దర్యాప్తు ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ కేసు త్వరలోనే ఒక స్పష్టమైన దశకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని సిట్ అధికారులు తనకు చెప్పారని అన్నారు. తాను చట్టపరమైన ప్రక్రియలకు పూర్తిగా సహకరిస్తానని, నిజాలు బయటకు రావాలన్నదే తన ఆకాంక్ష అని ఆరా మస్తాన్ స్పష్టం చేశారు.ఈ కేసులో సిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తోండటంతో రానున్న రోజుల్లో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని రాజకీయ, న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది ఫలితం రాష్ట్ర రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..

ములుగు: ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో.. వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి



సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు. ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని నిత్యం మంత్రుల బృందం పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆలయాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చి నేడు నిలుపుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి 251 కోట్లు మంజూరు చేశారని మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులను వేగవంతం చేస్తున్నారని నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్ హాయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతున్నదని చెప్పారు. చరిత్రలోనే కనివీని ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నామని. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి అని వివరించారు గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారనీ, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారనీ చెప్పారు సమ్మక్క-సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు.గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మద్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు. మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏది అవసరం పడిన వెంటనే తెప్పిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో అన్ని పనులు పూర్తి అవుతాయి.మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రుల బృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాజిరెడ్డి, మైపథి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై కెసిఆర్ సమరశంఖం



గజ్వేల్: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు సమరశంఖం పూరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయిన నేపథ్యంలో, మళ్ళీ 'నీళ్లు-నిధులు-నియామకాలు' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచే సమరం పూరించాలని చూస్తున్నట్లుగా తెలుస్తోంది. శుక్రవారం ఎర్రవల్లిలోని తన నివాసంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల ముఖ్య నేతలతో ఆయన సుదీర్ఘంగా సమావేశమై పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేశారు. ప్రధానంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ నీటి కేటాయింపు లకు అంగీకరించడం ద్వారా దక్షిణ తెలంగాణ రైతాంగానికి తీరని అన్యాయం చేస్తోందని కేసీఆర్ మండిపడ్డారు.ఈ అన్యాయాన్ని ఎండగట్టడమే కాకుండా, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచడానికి మూడు ఉమ్మడి జిల్లాల్లో మూడు భారీ బహిరంగ సభలను నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగిలో ఒక సభను, నల్గొండ జిల్లాలోని దేవరకొండ లేదా కొండమల్లేపల్లిలో రెండో సభను, మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యంత భారీ స్థాయిలో మూడో సభను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.రాబోయే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ బహిరంగ సభలను ప్రారంభించాలని కేసీఆర్ నేతలకు దిశానిర్దేశర చేశారు. సంక్రాంతి పండుగ కంటే ముందే ఒక సభను నిర్వహించి, పండుగ తర్వాత మిగిలిన రెండు సభలను పూర్తి చేయాలా? లేక మూడు సభలను సంక్రాంతి తర్వాతే వరుసగా నిర్వహిం చాలా అనే అంశంపై తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ముఖ్యంగా ఈ మూడు సభలకు కేసీఆర్ స్వయంగా హాజరై ప్రసంగించబోతుండటంతో అటు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గత పదేళ్ల తమ పాలనలో చేసిన అభివృద్ధిని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పోలుస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో వెనకడుగు వేయకూడదని ఆయన నేతలకు స్పష్టం చేశారు. ఈ సభల ద్వారా దక్షిణ తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును తిరిగి నిరూపించుకోవాలని చూస్తోంది.

# పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం

**నిందితుడు రవికుమార్ ఆస్తులపై హైకోర్టుకు ఎసిబి నివేదిక**

అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణిలో జరిగిన చోరీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన నిందితుడు రవికుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులపై ఏసీబీ ఒక మధ్యంతర నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికను ఏసీబీ డీజీ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సమర్పించారు. ఈ నివేదికను స్వీకరించిన ఏపీ హైకోర్టు, దానిని సవివరంగా పరిశీలించిన అనంతరం తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. అలాగే ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం ఉందా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని సీఐడీకి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. పరకామణిలో జరిగిన చోరీ వ్యవహారంపై హైకోర్టులో ఈరోజు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు చాలా వరకు పూర్తి అయ్యిందని, అయితే కొన్ని అంశాలపై ఇంకా విచారణ మిగిలి ఉందని పేర్కొన్నారు. అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం, ఈ కేసులో పరిస్థితుల ఆధారంగా మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవకాశం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ అంశాన్ని కూడా సీఐడీ పరిశీలించాలని సూచించింది. కేసుకు సంబంధించిన తదుపరి విచారణను జనవరి 5వ తేదీకి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. అప్పటికి ఏసీబీ నివేదికపై పూర్తి స్థాయిలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఈ పరిణామాలతో టీటీడీ పరకామణి చోరీ కేసు మరింత కీలక మలుపు తిరగనుంది. రాబోయే రోజుల్లో చట్టపరంగా మరిన్ని నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది.

# సైబర్ నేరాల్లో కీలక నిందితుడి అరెస్ట్

**వేల సంఖ్యలో సిమ్ కార్డులు, కంప్యూటర్‌లు స్వాధీనం**

అమరావతి: సైబర్ నేరాలకు పాల్పడే కీలక నిందితుడిని ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి వేల సంఖ్యలో సిమ్ కార్డులతో పాటు, పలు కంప్యూటర్‌లు, ఇతర సాంకేతిక పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై సీఐడీ డీజీ ఆసిఫ్ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఇంటర్నేషనల్ మోసగాడిని అరెస్టు చేశామన్నారు. ఈ మోసాలకు పాల్పడేందుకు అనేక రకాల అధునాతన సాంకేతిక పరికరకాలు వాడుతున్నారని తెలిపారు. వారి నుంచి అనేక పరికరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇంటర్నేషనల్ కాల్స్‌ను లోకల్ కాల్‌గా మార్చి చూపుతున్నారని.. దీంతో చాలా మంది కాల్స్ మాట్లాడటం ద్వారా మోసపోతున్నారని చెప్పారు.

దేశ వ్యాప్తంగా పది వేల కోట్ల వరకు మోసం చేశారని.. ఒక్క ఏపీలో ఇరవై కోట్లు వరకు మోసం చేశారన్నారు. ఈ విధంగా అనేక దేశాల వారిని మోసం చేశారని... ఒకేసారి 64 సిమ్‌లతో వీరు కాల్స్ చేస్తున్నారని సీఐడీ డీజీ చెప్పారు. వేలకోట్ల రూపాయాలు మోసాల ద్వారా దోచుకున్నారని తెలిపారు. సిమ్ బాక్స్ ద్వారా, మాడ్యూల్స్ ద్వారా వీరు ఆపరేషన్ చేస్తున్నారన్నారు. ఎక్కడ నుంచి కాల్ చేసేది తెలియకుండా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. టెలిగ్రామ్ యాప్ ద్వారా వీరు మోసపూరిత లింక్‌లు పంపిస్తున్నారని అన్నారు. ఫేక్ కేవైసీ చేసి ఈ ముఠా సిమ్ కార్డులు సంపాదిస్తున్నారని చెప్పారు. ఏ సిమ్ ఎప్పుడు ఎలా ఆపరేట్ చేయాలో టెలిగ్రామ్ యాప్ ద్వారా వారికి సంకేతాలు పంపుతారని.. ఇదంతా పెద్ద ఆర్గనైజ్ క్రైంగా జరుగుతుందని వివరించారు. ఇందులో చాలా మందికి భాగస్వామ్యం ఉందన్నారు. కొంతమంది తెలిసి, మరికొందరు తెలియక ఈ ముఠాతో భాగస్వామ్యం అవుతున్నారని.. ప్రజలు కూడా వీటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

# ఎప్పటికైనా సొంతింటికి వెళ్లాల్సిందే



హైదరాబాద్:ఎమ్మెల్యే రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. ఎప్పికైనా సొంతింటికి వెళ్లక తప్పదని చెప్పారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి, ఒక అన్నయ్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోతే.. ఏదో ఒక రోజు అతను ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుందన్నారు. అలాగే తాను కూడా ఈ రోజు కాకపోయినా రేపైనా తన ఇంటికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. అయితే ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనంటూ దాటవేశారు. తాను బీజేపీకినిజమైన సైనికుడిని అని తెలిపారు. ఢిల్లీ లేదా రాష్ట్ర నాయకులు తనను పిలిచిన రోజున తిరిగి పార్టీలోకి వస్తానని తేల్చి చెప్పారు. ఇంతకు ముందు కూడా తాను ఇదే అభ్యర్థన చేశానని.. ఇప్పుడు కూడా అదే అభ్యర్థన చేస్తున్నానని చెప్పారు.

అసెంబ్లీలో స్వేచ్ఛ కల్పించాలని, ప్రతి ఎమ్మెల్యే, ప్రతి ఎంపీకి వారి నియోజకవర్గంలో స్వేచ్ఛ ఇవ్వాలని.. అప్పుడే బీజేపీ భవిష్యత్తులో అధికారంలోకి రాగలదని రాజాసింగ్ అన్నారు. ఈరోజు కాకపోయినా రేపైనా తనకు ఢిల్లీ పెద్దల నుండి లేదా రాష్ట్ర పెద్దల నుంచి పిలుపు వస్తుందని ఖచ్చితంగా తెలుసని చెప్పారు. వారి నుంచి ఫోన్ వస్తే.. తాను ఒకటే ఒక రిక్వెస్ట్ చేస్తానని అన్నారు. తమకు పార్టీ పెద్ద నాయకులు నుంచి స్వేచ్ఛ ఇవ్వండి అని కోరతానని చెప్పారు. అలా స్వేచ్ఛ ఇచ్చిన తర్వాత.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో తాము ఏ విధంగా యుద్ధం చేస్తామో అంతా చూస్తారని రాజాసింగ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కొంతకాలం క్రితం బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఏ పార్టీలో చేరకుండా ఒంటరిగానే ఉన్నారు. అయితే ఇటీవల ఆయన తిరిగి మళ్లీ బీజేపీలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఈ విషయమై ఆయన..పార్టీ అగ్రనేతలతో చేసిన చర్చలు సఫలమైనట్లు కూడా తెలుస్తోంది. నెల రోజుల్లో ఆయన కాషాయ కండువా కప్పుకోవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజాసింగ్ వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి.

# 42శాతం రిజర్వేషన్లతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను బీసీ భవన్‌లో ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు చేసిన తర్వాత నిర్వహించాలని కోరారు. అలా చేయకుండా ఎన్నికలకు వెళితే జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరఫున పెద్దఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డిసి ప్రకారం స్థానిక సంస్థలలోని బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని సీఎం అమలు చేసి మాట నిలుపుకోవాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## యాసంగి కి రైతు లకు ఇబ్బందులు లేకుండా చూడాలి:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఇర్కోడ్ చందలా పూర్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలి
శాశ్వత పంట కాలువలకు అవసరమగు నిధులు కేటాయించి కాలువల పనులు చెపట్టాలని కలెక్టర్ ను ఫోన్ లో కోరిన హరీష్ రావు.
కాలువల్లో పెరుక పోయిన తుంగా, చెత్త ను పూడిక తీయాలి
ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.వచ్చే యాసంగి కి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పంట పొలాలకు నీరు అందించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఇరిగేషన్ అధికారులను కోరారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో ఇరిగేషన్ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ. గత యాసంగి లో ప్రభుత్వం సరైన ప్రణాలిక లేక రైతుల పంట పొలాలకు సాగు నీరు అందించడం లో ఇబ్బందులు పడ్డారని. నా స్వంత డబ్బులు ఇచ్చి తాత్కాలిక కాలువలు తీసి నీరు అందించే పరిస్థితి వచ్చిందని..అది దృష్టిలో పెట్టుకొని వచ్చే యాసంగి వరకు శాశ్వత కాలువలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.. అవసరమగు భూసేకరణ చెపట్టాలని భూసేకరణ కాలువ ల నిర్మాణానికి కావాల్సిన నిధులు ఇవ్వాలని ఫోన్ లో కలెక్టర్ ని కోరారు. యాసంగి రైతు లకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఇర్కోడ్, చందలపూర్ లో నిర్మించే లిఫ్ట్ పనులు వేగవంతం కావాలని కోరారు.. అదేవిదంగా నియోజకవర్గం లో పెండింగ్ లో ఉన్న చెక్ డ్యామ్ పనులు త్వరిత గతిన చేపట్టాలని చెప్పారు. అదేవిదంగా కాలువల్లో పెరుక పోయిన తుంగా, చెత్త చెదారం పూడిక తీయాంచాలని అధికారులతో చెప్పారు. నియోజకవర్గం లో పలు పెండింగ్ పనులు వేంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఈఈ గోపాల్ కృష్ణ, ఈఈ శంకర్, డిఈ చంద్ర శేఖర్,శిరీష, వినయ్, ఆంజనేయులు, విద్యా సాగర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**. బద్వేలు ఉదయం ప్రతినిధి**




కడప జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ ప్రధాన కార్యాలయం నందు డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సరం బ్యాంకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని 4500 కోట్ల రూపాయలు లక్ష్యంగా చేసుకొని కచ్చితంగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవటానికి ప్రతి ఉద్యోగి తన వంతు కృషి చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో రుణాలు మంజూరు చేసి ఇటు రైతాంగానికి అటు బ్యాంకు అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రముఖ పుణ్యక్షేత్రాలకు దీటుగా రూపుదిద్దుకోనున్న బ్రహ్మంగారిమఠం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పుణ్యక్షేత్రం..

**మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృషితో మారనున్న బ్రహ్మంగారిమఠం రూపురేఖలు..**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




కేంద్ర ప్రభుత్వం ప్రసాదం స్కీం కింద 136.63 కోట్ల రూపాయలతో చేపట్టనున్నా అనేక అభివృద్ధి పనులు.. లక్షలాది రూపాయలు సొంత నిధులు వెచ్చించి బ్రహ్మంగారిమఠం సర్వాంగ సుందరంగా రూపుదిద్దే అభివృద్ధి పనులకు సంబంధించిన (డీపీఆర్ )ను తయారు చేపించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్.. తనను గెలిపించిన ప్రాంత ప్రజలకు ప్రాంతానికి అభివృద్ధి చేయాలన్న తపన ఎంత ఎత్తుకు ఎదిగిన పుట్టిన ప్రాంతాన్ని మరువకుండా అభివృద్ధి చేయాలన్న ఆకాంక్ష గొప్పదంటున్నా మండల ప్రజలు..నాడు సిద్దయ్య గారి మఠం అభివృద్ధి చేయడం. .నేడు బ్రహ్మంగారి మఠం చేయనుండటం పట్ల ప్రజల మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యే పుట్టా. .వీరబ్రహ్మేంద్ర స్వామికి అనేక రాష్ట్రాలు దేశాల్లో భక్తులు ఉండటం గమనార్హం..భవిష్యత్తు చెప్పిన కాలజ్ఞాని పుణ్యక్షేత్రాన్ని ఇంత పెద్ద స్థాయిలో అభివృద్ధి కి శ్రీకారం చుట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న బ్రహ్మంగారి భక్తులు.. బ్రహ్మంగారిమఠం డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ డిపిఆర్ చిత్రాలను చూస్తే ఏ స్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నది గమనించవచ్చు..ఈ స్థాయిలో అభివృద్ధి చెందితే బ్రహ్మంగారి మఠం టూరిజం మరింత అభివృద్ధి చెంది వ్యాపారాలు పెరిగి తద్వారా మైదుకూరు నియోజకవర్గం తలమానికంగా బ్రహ్మంగారిమఠం రూపుదిద్దుకుంటుందంటున్న ప్రజలు.

## గజ్వేల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



గజ్వేల్ నియోజకవర్గంలో నూతనంగా గెలిచిన 94 మంది సర్పంచ్ లను అభినందించి సత్కరించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి
ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి , ఎలక్షన్ రెడ్డి,మాజీ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,ఇతర ముఖ్య నేతలు
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.గజ్వేల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు.
గజ్వేల్ గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లుగా గెలిచి ప్రజా పాలన ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తీసుకుంటున్న.రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్,రాబోయే శాసన సభ,పార్లమెంట్ ఎన్నికల వరకు మీరే గ్రామాల్లో బలం.గతంలో సర్పంచ్ లకు అనేక ఇబ్బందులు ఉండేవి ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,సన్న వడ్లు బోనస్ లాంటి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత సర్పంచ్ లది.
ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట్ స్వామి గ్రామాలకు ప్రత్యేక ఫండ్ ద్వారా అభివృద్ధి చేసేలా గ్రామాల్లో ఉన్న సమస్యలపై నివేదిక ఇవ్వండి అవసరమైన చోట బస్సులు ఇస్తాం.
సమస్యల పరిష్కారానికి మీ బలం తోడవుతుంది.ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
వచ్చే దారిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కనబడింది అక్కడికి ఎవరు వెళ్ళడం లేదు,
వచ్చే సారి కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండాలి.ప్రజలు చెప్పే సమస్యలు పరిష్కారం దిశగా మేము అండగా ఉంటాం.సిద్దిపేట జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కి అండగా ఉంటూ మనోధైర్యాన్ని ఇస్తున్నాం
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా బాధ్యతగా వ్యవహరిస్తాం.మేము ఎన్ని చేసిన గ్రామాల్లో కనబడేది మీరు పార్టీ గౌరవాన్ని, ప్రభుత్వ గౌరవాన్ని కాపాడేలా మీరు ముందుండాలి.కాంగ్రెస్ శాసన సభ్యుడు లేని నియోజకవర్గల్లో ప్రత్యేక చొరవ తీసుకుని మీకు అండగా ఇంచార్జి మంత్రి ఉంటారు.ఓడిపోయిన వారిపై సానుభూతి ఉంటుంది వచ్చే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో మీరు గెలవాలి.
ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా మనం పని చేయాలి
సర్పంచ్ లుగా గెలిచిన అందరికీ పార్టీ పక్షాన ప్రభుత్వం పక్షాన అభినందనలు శుభాకాంక్షలు.

## ఆదోని జిల్లాకై 17 వ రోజుకి చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

### అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన జేపీసీ నాయకులు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో రాయలసీమ లో అత్యంత వెనుకబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లాగా చేయాలని ఎమ్మిగనూరులో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి అనంతరం 17వ రోజున దీక్షను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు గణేష్, ఆఫ్రిది, శేఖర్, కృష్ణ, రాజు, యేసుబు, సత్య రెడ్డి, బాల రాజు, భాతకన్నా మాట్లాడుతూ ఆదోని డివిజన్లో ఉన్న కోస్గి కౌతాళం ఆలూరు మంత్రాలయం మండలాల్లో సాగునిరు త్రాగునీరు లేక ప్రతి సంవత్సరం వేల కుటుంబాలు వలసలు వెళ్తున్నాయని, దీని ద్వారా విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆదోని జిల్లా అయితే పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి అవుతాయని రైతులుకు సాగునీరు తాగునిరు అందించవచ్చు అని,అలాగే సరైన ఉద్యోగాలు లేక ఎంతో మంది యువత వేరే రాష్ట్రాలకు వలస వెళు న్నారని అదే ఆదోని జిల్లా అయితే ఇక్కడ పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని దీని ద్వారా యువత కు ఇక్కడ ఉపాధి దొరుకుతుందని వారు తెలిపారు. ఆదోని జిల్లాకై వివిధ రూపాల్లో ఉద్యమాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని అందుకే జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు హనీఫ్ ప్రసాద్ సత్తన్న ఎల్లప్ప నరసింహుడు రాముడు వీరేష్ చేనేత నాగరాజు నీలకంఠ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా సిపిఐ 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలు

**తుగ్గలి: ఉదయం న్యూస్:**

తుగ్గలి మండల పరిధిలోని గల రాంపల్లి, పెండేకల్ ఆర్.ఎస్,రామకొండ గ్రామాలలో సిపిఐ శత జయంతి ఉత్సవాలను సిపిఐ నాయకులు, కార్యకర్తల శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్,తుగ్గలి మండల సిపిఐ కార్యదర్శి సుల్తాన్,రైతు సంఘం తాలూకా అధ్యక్షులు ఉమాపతి లు కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముందుగా సిపిఐ శత జయంతి ఉత్సవాలలో భాగంగా సిపిఐ జండాలను వారు ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య కు మండల సిపిఐ నాయకులు ఘనంగా సన్మానించారు.అదేవిధంగా మూడు గ్రామాలలోని సిపిఐ సీనియర్ నాయకులను కూడా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిపిఐ శత జయంతి వేడుకలలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రజల,రైతుల సమస్యలను పరిష్కరించడంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని వారు తెలియజేశారు. 100 సంవత్సరాలుగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ఎంతోమందికి ధైర్యాన్ని నింపిందని వారు తెలియజేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి పార్టీ మనుగడకు మరింత గట్టి పునాది వేయాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాంపల్లి టైలర్ లాలన్న,చాకలి లాలప్ప,పెండేకల్ ఆర్.ఎస్ హోటల్ వీరారెడ్డి,ఉమాపతి, రామకొండ గ్రామం మాజీ సర్పంచ్ పద్మావతమ్మ,కుడుముల రాముడు, గోపాల్,మీసాల పెద్దయ్య,మండలం సహాయ కార్యదర్శి సూరారెడ్డి,రాంపల్లి గ్రామ కార్యదర్శి రంగుడు,పెండేకల్ గ్రామం కార్యదర్శి మాబు పిరా, రామకొండ గ్రామం కార్యదర్శి మద్దిలేటి, వినోదు,ప్రతాప్,సిపిఐ కార్యకర్తలు, సానుభూతిపరులు తదితరులు పాల్గొని శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ ఎప్పటినుంచంటే..!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




తెలంగాణ శీతకాల అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. 2025, డిసెంబర్ 29 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి.
ఈ మేరకు గవర్నర్ ఆమోదంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు నోటిఫికేషన్ జారీ చేశారు. అసెంబ్లీ సెషన్ ప్రారంభమైన తర్వాత సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై బీఏసీ బిజినెస్ అడ్వైజరీ కమిటీ, సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు.ఈ సెషన్?లో కృష్ణా,గోదావరి నీటి కేటాయింపులు, పాలమూరు-రంగారెడ్డి సహా పెండింగ్ ప్రాజెక్టులపై సమగ్ర చర్చ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోన్నట్లు సమాచారం. అలాగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రణాళిక గురించి హౌస్?లో డిస్కస్ చేయనున్నట్లు సమాచారం.
ఓ వైపు కృష్ణా, గోదావరి నీటి కేటాయింపుల విషయంలో ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం..మరోవైపు ఆయనకు కౌంటర్?గా అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసరడంతో ఈ సెషన్?పై ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైనప్పటి నుంచి అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటున్న అపొజిషన్ లీడర్ కేసీఆర్,ఈ సారైనా అసెంబ్లీకి వస్తారా లేదా అనే దానిపై ఆసక్తి నెలకొంది. సభలో అధికార, ప్రతిపక్ష నేతల మాటల యుద్ధం శీతకాలంలో సెగలు రేపనుంది.

### శ్రీ శివరామ నంద సరస్వతిని కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీ శివరామానంద సరస్వతి స్వామి శుక్రవారం పోరుమామిళ్లకు విచ్చేసిన సందర్భంగా, వారిని మర్యాదపూర్వకంగా కలిసిన బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్సీపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి . ఈ కార్యక్రమములో వైయస్సార్సీపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది.లి

## భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు..

**దేవనకొండ న్యూస్ :దేవనకొండ డిసెంబర్ 26**



భారత గడ్డపై సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకొని 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భముగా ప్రజా పోరాటాలు నిరంతరం కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి పేర్కొన్నారు. శుక్రవారం దేవనకొండ మండల కేంద్రంలో సిపిఐ శతజయంతి ముగింపు ఉత్సవాల సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు ఆధ్వర్యంలో సిపిఐ శ్రేణులు సంత మార్కెట్ నుండి బస్టాండ్ మీదుగా సిపిఐ కార్యాలయం వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ కార్యాలయం ముందు అరుణపతాకాన్ని సీనియర్ నాయకులు కే. మద్దిలేటి శెట్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారు. 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ లో సిపిఐ ఆర్భవించిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన పార్టీ సిపిఐ అన్నారు. నేటితో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగిందని తెలిపారు. దేశంలో నాటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సిపిఐ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా పార్లమెంట్ భవనం ప్రారంభించిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని అన్నారు.దేశంలో, రాష్ట్రంలో అనేక సాగునీటి ప్రాజెక్టుల సాధనలో పోరాటాలు చేసి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడిన పార్టీ సిపిఐ అన్నారు. వెట్టిచాకిరి విముక్తికై, నిరంకుశ నైజాం నవాబును గద్దె దించడానికి మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐ పార్టీ దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బజారి, నరసింహులు, కిష్టన్న, వీరాంజి, హరిచంద్ర, దస్తగిరి, నరసింహులు, తిక్కయ్య, నాగరాజు, కండప్ప, రాజశేఖర్, కృష్ణ, శేఖర్, రామాంజి ,భాస్కర్, హనుమప్ప, నాగన్న, ప్రసాదు, రఫీ, మధు, ఆచారి, ఓంకార్, మహదేవ్, మహేష్, శ్రీనివాసులు, కోదండ, గోపాల్, రామంజి, విజయ్, చంటి, నాగేష్, ఖాదర్, లక్ష్మన్న, రమేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### రెవెన్యూ సదస్సులతో రైతుల భూ సమస్యలు పరిష్కారం... తహసిల్దార్ రవి



**తుగ్గలి: ఉదయం న్యూస్:**

జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు.శుక్రవారం రోజున ప్రారంభమైన రెవెన్యూ సదస్సులో మండల పరిధిలోని గల చెన్నంపల్లి,కడమకుంట్ల రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన రైతుల ద్వారా భూ సమస్యల పరిష్కారం కొరకు అర్జీలను వారు స్వీకరించారు. ఈ ప్రత్యేక రెవెన్యూ సదస్సు ద్వారా రైతుల అందజేసిన అర్జల ఆధారంగా భూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ రవి తెలియజేశారు.27వ తేదీన అనగా శనివారం రోజున ఎర్రగుడి,జొన్నగిరి, పగిడిరాయి రెవెన్యూ గ్రామాలకు సంబంధించి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని,ఈ అవకాశాన్ని భూ సమస్యలు గల రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రవి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు కృష్ణారెడ్డి, నవీద్ పటేల్ రెడ్డి,నాగేంద్ర,వీఆర్ఏ శేఖర్,శభాష్ పురం మోహన్ తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన మహోన్నతుడు మాజీ ప్రధానిమన్మోహన్ సింగ్




**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మొదటి వర్ధంతి వేడుకలు**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి,శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి కృషి చేసి, ఆర్థికమంత్రిగా,ప్రధానమంత్రిగా భారతదేశానికి విశిష్ట సేవలు అందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి వర్ధంతి సందర్భంగా వారికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో గురువారం న సోమప్ప సర్కిల్ నందు ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కాసిం వలి, ఎన్ ఎస్ యు ఐ. జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశంలో దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మన్మోహన్ దే అన్నారు. కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చేసేలా కృషి చేశారని తెలిపారు. ఈయనను ప్రతిఏటా స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజయ్, లోకేష్ అన్సార్ ,భాష ,రఫిక్, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు ప్రారంభం. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, అందుకు చెకుముకి సంబరాలు, సైన్స్ ఫెయిర్ దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పద్మ నగర్ లోని పారమిత హెరిటేజ్ స్కూల్లో ఈనెల 26 నుండి 28 వరకు రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఈ సంబరాల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ ప్రతి అంశాన్ని శాస్త్రీయ కోణంలో ఆలోచించాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్, చెకుముకి సంబరాలు వంటివి ఉపకరిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో ప్రజల్లో మూఢనమ్మకాలను చెరిపివేస్తూ సైన్స్ కోణంలో అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక సేవలు అభినందనీయమని తెలిపారు.

నిత్యజీవితంలో రోజువారి కార్యక్రమాన్నీ సైన్స్ తో ముడిపడి ఉన్నాయని అన్నారు. విద్యార్థులు ముఖ్యంగా గణితం, సైన్స్ సబ్జెక్టులపై దృష్టి పెట్టాలని అన్నారు. నేర్చుకున్న అంశాలను నిత్యజీవితంలో సైన్స్ కోణంలో పరిశీలించాలని సూచించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ తోటి విద్యార్థులతో చర్చించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు థియరీ పాఠాలతోపాటు ప్రాక్టికల్స్ పై దృష్టి సాధించాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో సైన్స్ ప్రయోగశాలలను తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు. మోడల్ స్కూల్ పిల్లలు సైన్స్ పట్ల చూపుతున్న ఉత్సాహం అభినందనీయమని, వారి ప్రయోగాలు, ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. పాఠశాలల్లో వివిధ అంశాల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన క్లబ్స్ సభ్యులు మరింత మంది విద్యార్థులు రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు.

తాను గతంలో సైంటిస్ట్ గా పని చేసిన అనుకోని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్, జెవివి రాష్ట్ర కార్యదర్శి పి.మనీంద్రం, సీసీఎంబి మాజీ డైరెక్టర్ మోహన్ రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ ప్రసాదరావు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, చక్రపాణి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జె వి వి వైస్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, జె వి వి నాయకులు ఆనంద్ కుమార్, వెంకటేశ్వరరావు, రామచంద్రయ్య, శ్రీకాంత్, వరప్రసాద్, అందే సత్యం, సిహెచ్ రామరాజు,ఆర్ వెంకటేశ్వరరావు,ఎన్ దేవేందర్,గంగారాం,శంకర్, రమేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు జన్మదిన వేడుకలు

## ఎమ్మెల్యే శ్యాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు రాతన ఈరమ్మ,మైరాముడు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కేఈ శాంబాబు పుట్టినరోజు సందర్భంగా తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు రాతన ఈరమ్మ,రాతన మైరాముడు హైదరాబాదులోని ఎమ్మెల్యే శ్యాంబాబు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేశారు.అదేవిధంగా మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి సతీమణి,ఎమ్మెల్యే కె.యి శాంబాబు తల్లి పద్మావతి ను తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు రాతన ఈరమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో దూరం నుండి తన నివాసానికి వచ్చి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసిన ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.తుగ్గలి మండల పరిధిలోని గల అన్ని గ్రామాల యందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేకును కత్తిరించి శ్యాంబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# బనగానపల్లె పట్టణంలో పర్యటించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి...



**కొలిమిగుండ్ల డిసెంబర్ 26(ఉదయం న్యూస్:):**

బనగానపల్లె పట్టణంలో శుక్రవారం నాడు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటించారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి పనులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. శిధిలావస్థకు చేరుకున్న పాత ఎమ్మార్వో భవనాన్ని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. పాత ఎమ్మార్వో భవనానికి మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి చేస్తామని మంత్రి అన్నారు. అనంతరం రేషన్ గోడౌన్ లో ఉన్న సరుకులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# టిడిపిలో కష్టపడ్డ వారందరికీ గుర్తింపు

**రాయచోటి, డిసెంబర్ 26: (ఉదయం ప్రతినిధి)**



తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందని కార్యకర్తలు నాయకులు వారి చేసిన సేవలను గుర్తించి టిడిపి అధిష్టానం తగిన పదవులు ఇస్తోందని రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు .శుక్రవారం రాజంపేట పార్లమెంటు పరిధిలో పదవులు పొందిన పలువురు టిడిపి నేతలు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ని కలసి సెలవులతో సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూరాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రామాపురం టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణ లుకృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల టిడిపి అధిష్టానం పార్లమెంట్ కమిటీలు ప్రకటించగా అందులో పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంపల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాయచోటి లోని టిడిపి పార్టీ కార్యాలయంలో లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రామాపురం టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణ లు శాలవ కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో టిడిపిని బలోపేతం చేయాలని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి పార్టీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవదర్శన్ రెడ్డి, కుమ్మరపల్లి టిడిపి నాయకులు నందలూరు కోటిరెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి రామకృష్ణ గౌడ్, కదిరి నరసింహులు, రామాపురం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పోశాల దర్బార్, నాయకులు పోశాల శ్రీనివాసులు, పో శాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారుశుక్రవారం మండలంలోని కస్తూరిరాజుగారిపల్లి గ్రామంలో గల టిడిపి సీనియర్ కార్యకర్త బడుగు రామయ్య సోదరుడు నరసింహులు మృతి చెందడంతో వారి భౌతికకాయానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ మమతారెడ్డి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డిరాయచోటి టీడీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా నూతనంగా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాధ్యతలు చేపట్టిన మమత లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అభినందనలు తెలుపుతూ సత్కరించారు. పార్టీ కి ఆమె చేసిన సేవలకు తగిన పదవి లభించిందని, పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మమతా మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాకు పదవి ఇవ్వడం ఆనందంగా ఉందని ఇది మరింత బాధ్యతను పెంచుతుందని పేర్కొన్నారు రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుమార్ రెడ్డి, శివారెడ్డి మండల టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు..పట్టణంలోనే మదనపల్లి రోడ్డు నందుగల డాక్టర్ రామరాజు ఇటీవల ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారి ఇంటి దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించి,ధైర్యం చెప్పిన నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి.పట్టణంలోనే మంత్రిక్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లి మండలానికి చెందిన రమ్యతేజ ను రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి గా నియమించడానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులుమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు.ఈ సందర్భంగా రమ్య తేజ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ లో కష్టపడిన ప్రతి ఒక్కరికీ కచ్చితంగా గుర్తింపు ఉంటుంది అని, పార్టీ కోసం పని చేయడం గొప్ప అదృష్టం గా భావిస్తున్నాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మదనమోహన్ మరియు పట్టణ టిడిపి అధ్యక్షుడు బోనమల ఖాదరవల్లి మరియు కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి ఎంవి రమణ యాదవ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాయచోటి టీడీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

# బస్కి పంచాయితీ నిధుల దృవీనియోగంపై వెంటనే విచారణ చేయాలి: సిపిఎం నాయకులు

**(అరకులోయ ఉదయం న్యూస్)**




పత్రిక విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు బురిడి దశరథ్ మాట్లాడుతూ, బస్కి వైసిపి సర్పంచ్ పాడి రమేష్ అభివృద్ధి పేరుతో బస్కి పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం చేసిన నిధులపై సమగ్ర విచారణ చేయాలి. డిసెంబర్ నెల 5వ తేదీన పాడేరు స్పందన మీ కోసం కార్యక్రమం లో క్లాప్ మిత్ర లు పంచాయతీ ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. పిర్యాదును స్పందించిన డిపిఓ వెంటనే విచారణ చేపడతామని చెప్పి ఈరోజు వరకు విచారణ చేపట్టలేదు కనీసం మండల అభివృద్ధి అధికారి వారికి కూడాను నిధుల దుర్వినియోగంపై చేసిన ఫిర్యాదు సమాచారం ఇప్పటివరకు తెలియజేయలేదు పనిచేసిన క్లాప్ మిత్రలకు కూలి చెల్లించకుండా నిధులు డ్రా చేసి ప్రజల సొమ్ము దుర్వినియోగం జరిగిందని ఆదరాలతో సహా పాడేరు స్పందనకు ఫిర్యాదు చేశాము ఫిర్యాదుకి ఫలితం లేదు విచారణ అధికారులు నిర్లక్ష్యంపై పంచాయతీరాజ్ కమిషనర్ కి ఫిర్యాదు చేస్తాము అవినీతిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోతే పంచాయతీ కార్యాలయంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రజలు క్లాప్ మిత్రలు సిద్ధంగా ఉన్నారు. సుమారు 31 లక్షలు పైచిలుకు నిధులు దుర్వినియోగం జరిగింది వాటిపై ఎటువంటి సమగ్ర విచారణ చేయలేదు అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు అధికారం అడ్డం పెట్టుకొని నిధులు దుర్వినియోగం చేశారు అవినీతిపై విచారణ చేసి పంచాయతీ ప్రజలకు మోసం చేసిన పంచాయతీ అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్చేశారు పంచాయతీలో ఇప్పటివరకు ఏ ఒక్క విద్యుత్ స్తంభాలకు బల్బులు వెయ్యలేదు రిపేరు పేరుతో ఒకటికి రెండు మూడు సార్లు డబ్బులు డ్రా చేసి ఉన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి బస్కి పంచాయితీ నిధులు దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఈ పత్రిక సమావేశంలో కిల్లో అర్జున్ ,సమర్ధి డొంబు వంతల ప్రసాద్ పాల్గొన్నారు.

# విటమిన్ బి12 డెఫిషియెన్సీ..!

## డాక్టర్. డిసి తిరుపతిరావు ఎండి సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్ కరీంనగర్

**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి:**



ఎక్కువ స్ట్రెస్‌కి గురయ్యే ఉద్యోగాల్లో ఉన్న వారికి తరచూ విటమిన్ బి12 డెఫిషియెన్సీ ఏర్పడుతూ ఉంటుంది. మానసిక వత్తిడి శరీరంలో పెద్దమొత్తంలో బి విటమిన్స్‌కి ఖర్చుచెయ్యడం దీనికి ప్రధాన కారణం. అవగాహన కోసం సలహాలు: శరీరంలో అసమతౌల్యత ఏర్పడింది అని ఈ సంకేతాలను బట్టి అర్థం చేసుకోవాలి. చాలామందికి దీనికి పరిష్కారంగా ఎక్కువ డోసుల్లో బి కాంప్లెక్స్ టాబ్లెట్లని తీసుకుంటూ ఉంటారు. సమస్య సాల్వ్ అయినట్లు ఉంటుంది గానీ, సమస్య అసలు కారణాలు అర్థం చేసుకోకుండా తాత్కాలికంగా ఉపశమనం పొందితే ఉపయోగం ఉండదు.సమస్య మూలాల్లోకి వెళితే: ఒత్తిడి అనేది మనస్సు, శరీరాలను ఒక స్థాయికి మించి అలసటకు గురిచేస్తే ఏర్పడేది. అది విపరీతంగా ఆలోచించడం కావచ్చు, శారీరక కష్టం చెయ్యడం కావచ్చు. శరీరం, మనస్సు యొక్క సామర్థ్యాలకు మించి వాటిని వాడితే అది రాజసిక గుణాన్ని శరీరంలో పెంచుతుంది. అంటే ఒక వెహికిల్‌కి దానికి ఉద్దేశించ బడిన స్పీడ్ కన్నా విపరీతమైన స్పీడ్‌తో నడపడం లాంటిది అన్నమాట. విటమిన్ డి. లోపాన్ని గుర్తించే లక్షణాలు: కండరాల బలహీనత: ఎలాంటి కారణం లేకుండా కండరాల పరిమాణం తగ్గడం, అనవసరంగా నొప్పిగా అనిపించడం విటమిన్ డి. లోపానికి సంకేతం. నాడీ కణాలకు సరిగా విటమిన్ డి. అందనప్పుడు అలాంటి సమస్య మొదలవుతుంది.

డిప్రెషన్: విటమిన్ డి. లోపిస్తే డిప్రెషన్ వేధిస్తుంది. అనవసరంగా డిప్రెషన్ కు లోనవడం, చిన్న విషయానికి ఎక్కువగా చింతించడం వంటి లక్షణాలు విటమిన్ డి. లోపాన్ని సూచిస్తాయి.

నొప్పి: ఎక్కువగా నొప్పులకు గురవుతున్నారంటే జాగ్రత్త వహించడం మంచిది. ఎన్ని రోజులైనా..తలనొప్పి, కండరాల నొప్పి వంటివి తగ్గడం లేదంటే..ఒకసారి విటమిన్ డి. టెస్ట్ చేయించు కోవడం మంచిది. ఎముకలు: విటమిన్ డి. కి ఎముకల ఆరోగ్యానికి చాలా దగ్గరి సంబంధముంది. విటమిన్ డి. లోపిస్తే ఎముకల ఆరోగ్యం క్షీణిస్తుంది.

బీపీ: విటమిన్ డి.లోపిస్తే బ్లడ్ ప్రెషర్ పెరిగే అవకాశముంది. గుండె ఆరోగ్యంలో విటమిన్ డి. ప్రధానం. ఒక వేళ బీపీ పెరిగిందని అనిపించినా,చిన్న విషయాలకూ చిరాకు పడుతున్నా..విటమిన్ డి. పై శ్రద్ధ వహించాలి. వెంటనే డాక్టర్ ని సంప్రదించి జాగ్రత్త పడాలి.

చిరాకు: చీటికి మాటికి చిరాకులకు, కోపానికి గురవుతున్నారా.. అయితే మీ శరీరంలో విటమిన్ డి. ఏ స్థాయిలు ఎలా ఉన్నాయో చెక్ చేసుకోండి. విటమిన్ డి. లోపిస్తే మెదడులో మానసిక ఒడిదుడులపైపై ప్రభావం. దీన్ని సరిచెయ్యాలంటే లక్షణాలు కనిపించగానే విటమిన్ డి.టాబ్లెట్స్ వేసుకుని సమస్యని దాచిపెట్టడం కాదు, మన మానసిక వత్తిడిని తగ్గించుకోవడం సరైన పరిష్కారం.. డాక్టర్. డిసి తిరుపతిరావు ఎండి సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్ కరీంనగర్ అన్నారు.

# ఉత్తేజిత ఆత్మకూరు

## 18వ సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి



కొత్తపల్లి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు, ఉద్యోగులకు, ప్రజలకు వ్యతిరేకంగా చేపడుతున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం చేసుకునేందుకు విశాఖపట్నం లో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలలో చర్చించి భవిష్యత్ కార్యాచరణకు కార్మికులను ఉద్యోగులను ఐక్యం చేయడం జరుగుతుందని సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి రామ్ నాయక్, నాయకులు గోపాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, మండల కార్యదర్శి దినేష్ లు అన్నారు. కొత్తపల్లి మండల కేంద్రంలో మహాసభలు జయప్రదం చేయాలని ప్రచార జాత నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో కార్మికులను నయా బానిసలుగా చేసే విధానాలను అమలు చేస్తుందని ముఖ్యంగా బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోర్టులుగా కుదింపు చేసి కార్మికులను నయా బానిసలుగా పెట్టుబడిదారులకు కార్పొటి సంస్థలకు అనుకూలమైన విధానాలను చేస్తుందని అదేవిధంగా ప్రపంచ దేశాల సైతం ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేస్తుంటే మన దేశంలో 13 గంటల పాటు పని విధానాన్ని అమలు చేయాలని ఇప్పటికే వివిధ రాష్ట్రాలకు నోటి పై చేయడాన్ని రాష్ట్రాలు అమలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్, రైల్వే, రక్షణ ,ఎల్ఐసి, పోస్టల్, బ్యాంకు లాంటి సంస్థలను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పి జెప్పి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని వీటివలన ప్రజలకు అనేక ఇబ్బందులు రాబోయే కాలంలో ఎదురవుతాయని, వీటి పైన గత మూడు సంవత్సరాల కాలంలో సిఐటియుగా చేసిన పోరాటాలను సమీక్షించుకుని రాబోయే కాలంలో మరో మూడు సంవత్సరాలకు అనుగుణంగా బిజెపి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు చేసే దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను ఉద్యోగులను ప్రజలను చైతన్యపరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. నాలుగవ తేదీ మహాసభల అనంతరం విశాఖపట్నంలో లక్షలాది మంది కార్మికులు ఉద్యోగులతో భారీ బహిరంగ సభ జరిపి ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపించేలా కదం తొక్కుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసు, కార్మికులు పాల్గొన్నారు.

# పెదబుడులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## సర్పంచ్ దాసుబాబు

**అరకులోయ ఉదయం న్యూస్**



పెదలబుడు పంచాయతీ పరిధిలో పెదలబుడు, శరభగూడ గ్రామాలలో 15వ ఆర్థిక సంఘం నిధులతో ఆ గ్రామ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. పెదలబుడులో 250 మీటర్లు పొడవు గల సీసీ డ్రైన్, పంచాయతీ పరిధిలో ప్రజలకు సురక్షిత నీరు అందించేందుకు 5000 లీటర్లు రక్షిత ట్యాంకు నిర్మాణానికి ఆయన కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. శరబగూడ గ్రామంలో 150 మీటర్లు సీసీ డ్రైన్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన పంచాయతీ పరిధిలో ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. గ్రామం పరిధిలో రక్షిత మంచినీరు డ్రైన్ల నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధులతో శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సర్పంచులు దిష్టిబొమ్మలా ఉన్నారే తప్ప గ్రామపంచాయతీ పరిధిలో చెత్తను ఊడ్చేందుకు రూపాయి కూడా విదల్చని దుర్భర పరిస్థితి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీలకు 14, 15 ఆర్థిక సంఘం నిధులు ఇవ్వడం ప్రారంభమైందన్నారు. గత ప్రభుత్వ హయంలో పూర్తిగా పంచాయతీలకు రావలసినటువంటి నిధులను కూడా దుర్వినియోగం చేసి సొంత పథకాలకు వినియోగించుకున్నారన్నారు. ఈ ప్రభుత్వం పంచాయతీలకు దక్కాల్సిన 15 ఆర్థిక సంఘం నిధులతో పాటు అదనంగా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్న విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య నిర్వహణ అధికారి, వైస్ సర్పంచ్ నిర్మల చందు , వార్డ్ మెంబర్ సోమరాజు గారు, నాగరాజు , లక్ష్మణరావు ఎంపిటిసి ఎల్పి భీమరాజు , టిడిపి పంచాయతీ అధ్యక్షులు బోయి దామోదర్ , పిఎసిఎస్ డైరెక్టర్ ఎల్.బి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి సన్మానించిన తెలుగు దేశం పార్టీ నాయకులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి రితేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మని మర్యాద పూర్వకంగా కలిసిన టీడీపీ బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండ రామ్, కడప పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి జాబీబుల్లా తెలుగు యువత జిల్లా కార్యదర్శి జహంగీర్ తదితరులు.

ఉదయం న్యూస్



# కుంభస్థలం లాంటి పెద్ద గ్రామ పంచాయతీ ల్లో గులాబి జెండా ఎగిరింది.మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి .నీళ్లు ఇవ్వడానికి చేతకాక క్రాప్ హాలీడే ఇస్తున్నారు .రైతులు కష్టపడుతుంటే జిల్లా మంత్రి విహార యాత్ర చేస్తున్నాడు .పాలమూరు నది జాలాల హక్కుల సాధనకై సమావేశం .సోలిపూర్, సవాయి గూడెం ఫలితాలపై మీద కోర్టు లో కేసులు వేసాం..పెట్టుబడి లేని వ్యాపారం అంటే ఒక్కటే ఇతరులను విమర్శించడం..మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్ర శేఖర్ రెడ్డి .మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



అధికార పార్టీ అహం, మద్యం, డబ్బుల ముందు ఫోటీ లో నిలబడి గులాబీ జెండా మెడలో వేసుకుని ప్రజాక్షేత్రంలో యుద్ధం చేసి కుంభస్థలం లాంటి పెద్ద గ్రామ పంచాయతీ ల్లో గులాబి జెండా ఎగుర వేశారని ఎన్ని అడ్డంకులు సృటించిన రాష్ట్ర స్థాయి లో చరిత్ర సృష్టిచారు గోపాల్ పేట మండల ప్రజలు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని తన నివాస గృహం నుండి స్థానిక నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం రాజాపేట గ్రామ శివారులో గల జిల్లా పార్టీ కార్యాలయంలో నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లకు అభినందనలు తెలుపుతూ పాలమూరు నది జాలాల హక్కుల సాధనకై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మీద అధికారం లోకి వచ్చిన తరువాత రెండు నెలలోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని లక్షల మంది రైతులు యూరియా కోసం నిలబడ్డారని, ప్రభుత్వ ఉద్యోగుల పదవి విమరణ తరువాత రావాల్సిన డబ్బు లు ఇవ్వలేదని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో 60 మంది విద్యార్థులు చనిపోయారు, 700 మంది రైతులు చనిపోయారని ఇవ్వని ప్రభుత్వ వైఫల్యంకు నిదర్శనమన్నారు. నీళ్లు అదించడానికి చేత కాక జూరాల ప్రాజెక్టు నుండి 45 రోజులు వరద నీరు వృధాగా సముద్రం లో కలిసిన తరువాత కే ఎల్ ఐ మోటార్లు ఆన్ చేసారని వరద నీరు వచ్చిన సమయంలో ఆన్ చేస్తే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. జూరాల ప్రాజెక్టు కు పైన గల ప్రభుత్వం తో మాట్లాడి గతంలో నీళ్లు అందించి క్రాప్ హాలీడే అనేది లేకుండా చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం వరద నీరు సముద్రం లోకి వెళ్లిన తరువాత కర్ణాటక తో మాట్లాడలేక క్రాప్ హాలిడే ప్రకటించారన్నారు. నీళ్ల లేక రైతులు కష్టపడుతుంటే ఇక్కడ ఉన్న జిల్లా మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి సోమశిలలో విహార యాత్ర చేస్తున్నాడని అయన విమర్శించారు. గులాబీ పార్టీ పుట్టినప్పటి నుండి ఎన్ని ఉద్యమాలు జరిగిన, ఎన్నికలు జరిగిన గులాబి నాయకుల పోరాటం వెల్లకట్టలేనిదని పోరాడి ఓడిపోయినా వాళ్లు బాధ పడలేదు ఇక్కడికే అయ్యిపోయేలేదని భవిష్యత్ ఉందన్నారు.

ప్రభుత్వం జెడ్పిటిసి, ఎంపిటిసి ల ఎలక్షన్ పెట్టడం లేదని పెడితే ప్రస్తుతం రైతు భరోసా ఇవ్వాలి కాదా అవి ఇవ్వలేక జెడ్పి టీసి, ఎంపిటిసి ఎన్నికల గురుంచి మాట్లాడడం లేదని నిధులు వస్తాయి కాబట్టి రెండు సంవత్సరాల తరువాత గ్రామ పంచాయతీ ఎన్నికలు పెట్టారని ఆ కోవలోనే నిధులు ఎక్కడ తిరిగి పోతాయని ఉద్దేశ్యంతో మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది ఎంత వరకు ఆపితే అంత వరకు ఆపడానికి జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలను వాయిదా వేస్తున్నారన్నారు ఎమ్మెల్యే, మంత్రులు విధాన పరమైన నిర్ణయాలు మాత్రమే అనుసరించాలి తప్ప పూర్తి స్థాయి లో గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచులకు చెక్ పవర్ ఉంటుంది. ప్రతి అంశం లో విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి. ప్రజలతో సఖ్యతతో ఉండాలని నూతన సర్పంచులకు అయన సూచించారు. గ్రామ పంచాయతీ లలో పాలక మండలి సమావేశం, ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామ సభ పెట్టాలని అందుకు సంబందించి కార్యదర్శి కు ఆదేశాలు ఇవ్వాలి సభలో చర్చించాల్సిన అంశాలను ఎజెండా లో పొందు పరిచి మాట్లాడాలన్నారు. పాత ట్రాక్టర్ల లకు పట్టిన దుమ్ము దులపండి చెట్లకు నీళ్లు పోయండని పారిశుద్ధం మంచి నీరు మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని . ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు.

వ్యక్తిగత పంచాయతీ లకు సర్పంచులు దూరంగా ఉండాలి అంతే తప్ప వ్యక్తిగత పంచాయతీలన్ని నెత్తిన వేసుకోవద్దని ప్రజలకు ఏది ఉపయోగమో అది చేయాలి మీరు చేసే పని మీదనే మీకు విలువ పెరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీ లకు మన డబ్బులు మనకు వస్తాయి జి ఎస్టీ చట్టం లో మనం కొనే ప్రతి దానికి ట్యాక్స్ ఢిల్లీ కి పోతుందని రాష్ట్రం నుండి ఎంత ట్యాక్స్ పోతుందో అంత ట్యాక్స్ ఢిల్లీ ఇవ్వాలి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జనాభా ను దృష్టిలో పెట్టుకుని మనిషి ఇంత అని నిధులను మంజూరు చేస్తారని .

# బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి.




**ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి.**

**ఉదయం న్యూస్ కనిగిరి -**

ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో గురువాజిపేట సెక్టార్ సమావేశాన్ని శుక్రవారం కనిగిరి మండలం నడి మల్లాపురం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యంగా బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమాన్ని ఈ రోజు నుంచి వంద రోజుల పాటు గ్రామస్థాయిలో అమలు చేయాలని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ బాల్యవివాహ నిరోధక చట్టం 2006 పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాల్యవివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్యపరమైన నష్టాలను వివరించారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్లైన్ 1098 కు సమాచారం అందించాలన్నారు. బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్గా మారేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యకర్తల విధులపై సమీక్ష నిర్వహించి నెలసరి నివేదికలను పరిశీలించి పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుడగ జంగాల కాలనికి త్రాగునీటి పైప్ లైన్ వేయాలి.



**హొళగుంద, ఉదయం న్యూస్:**

మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 10 వ వార్డు బుడగ జంగాల కాలనికి త్రాగునీటి పైప్ లైన్ వేయాలని బుడగ జంగాల సంఘం నాయకులు రామాంజీని,టీడీపీ మైనార్టీ మండల అధ్యక్షులు మోహిన్ కార్యదర్శి రాజశేఖర్, సర్పంచ్ తనయుడు పంపాపతికి వినంతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ దాదాపు 300 వందల ఇళ్లు ఉన్న మా కాలనీకి నీటి పై వేసి త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలను కోరారు. లిశ్రీ మారెమ్మ అవ్వ గుడి ముందు కల్వర్టు వేయాలి.

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న శ్రీ మారెమ్మ అవ్వ దేవాలయం ముందు ఉన్న వంక పై స్లాబ్ వేసి ప్రమాదం జరగకుండా చూడాలని వినంతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో లోకేష్,మల్లేష్, అమరేశ్,పంపాపతి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకోడూర్ రైల్వే స్టేషన్ పనులు ప్రారంభించాలి:

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

రైల్వే లైన్ పనుల్లో కాలువల్లో కూడుకపోయిన మట్టిని వెంటనే తొలగించాకాలువల మీద జరుగుతున్న రైల్వే బ్రిడ్జ్ పనులు వేంటనే పూర్తి చేయాలి.

రైల్వే లైన్, కాలువ పనుల్లో ఇబ్బందులు లేకుండా చూడాలిరైల్వే అధికారులు, ఇరిగేషన్ అధికారుల సమన్వయం తో పని చేయాలి.

చిన్నకోడూరు లో నిర్మించే రైల్వే స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన హరీష్ రావు.

చిన్నకోడూరు మండలం లో రైల్వే లైన్, సాగు నీటి కాలువ ల పనులను క్షేత్ర స్థాయి లో తిరిగి పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.

రైల్వే లైన్ లో భాగంగా జరుగుతున్న పనుల నేపథ్యంలో సాగు నీటి కాలువ ల్లో మట్టి కూడుక పోయిందని వేంటనే తొలగించాలని రైల్వే అధికారులను హరీష్ రావు గారు ఆదేశించారు. రైల్వే అధికారులు, ఇరిగేషన్ అధికారులతో కలసి



చిన్నకొడూర్ మండలం లోని రైల్వే లైన్ ను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. చిన్నకోడూరు మండల కేంద్రం లో రైల్వే స్టేషన్ మంజూరు అయిందని స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. స్టేషన్ పనులు వేంటనే ప్రారంభించాలని చెప్పారు. పలు సూచనలు చేసారు.

అదేవిదంగా అధికారుల తో కలసి చిన్నకోడూరు, మాచపూర్, గంగపూర్ విఠలాపూర్ వరకు జరుగుతున్న రైల్వే పనులను క్షేత్రస్థాయి లో పరిశీలించారు. రైల్వే పనుల్లో భాగంగా రైల్వే లైన్ పక్కన ఉన్న సాగు నీటి కాలువల్లో మట్టి కూడుపక పోయిందని. వచ్చే యాసంగి లోపు మట్టిని తొలగించాలని అధికారులను కోరారు..రైల్వే లైన్ క్రాస్ అయ్యే క్రమం లో కాలువల మీద రైల్వే బ్రిడ్జ లు పురోగతి లో ఉన్నాయి. అ పనులు యాసంగి లోపు పూర్తి చేయాలని రైల్వే అధికారుల ను కోరారు.. వచ్చే యాసంగి లోపు రైతు లకు ఇబ్బందులు కలగకుండా రైల్వే అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయం తో పని చేయాలని చెప్పారు.

# పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం.

**హొళగుంద ఉదయం న్యూస్:**



మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ ఎంకప్ప ఆకస్మికంగా పరిశీలించారు.ఇందులో భాగంగా పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మరియు పాఠశాలలో వంటగది షెడ్,విద్యార్థులకు త్రాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని తెలియజేశారు.అంతేకాకుండా పాఠశాలలో నెలకొన్న సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.అనంతరం ఎల్ ఎల్ సి గెస్ట్ హౌస్ నందు పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులపై చర్చించారు.అలాగే వాల్మీకి సర్కిల్ నుంచి సినిమా వరకు సీసీ రోడ్డు వేసిన ఘనత కూటమి ప్రభుత్వం పార్టీకే దక్కుతుందన్నారు.అదేవిధంగా గ్రామానికి అదనపు మంచి నీటి ట్యాంక్ ఏర్పాటు చేయాలి పార్టీ నాయకులు వినంతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గోవింద గౌడ,మండల కన్వీనర్ అశోక్,సింగిల్ విండో డైరెక్టర్ ప్రసాద్,నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిదానంద, టీడీపీ మైనార్టీ మండల అధ్యక్షులు మోహిన్,విద్య కమిటీ చైర్మన్ ద్వారక నాథ్,కూటమి పార్టీ నాయకులు జాకీర్,చిన్న,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ టీడీపీ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన శ్రీమతి గుడిసె కృష్ణమ్మ మరియు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో బివి జగనేశ్వర్ రెడ్డి నివాసంలో పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైన శ్రీమతి గుడిసె కృష్ణమ్మ గారు, నూతనంగా నియమితులైన పార్లమెంట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ భాస్కర్ల చంద్రశేఖర్ గారు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, సెక్రటరీలు మరియు ఇతర కమిటీ సభ్యులు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు, తమ నియామకాలకు మార్గదర్శకత్వం, సహకారం అందించినందుకు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఎమ్మెల్యే గారు నూతన పార్లమెంట్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతం, ప్రజాసేవ లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ నియామకాలు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారి నాయకత్వం, ఆశీస్సులతో సాధ్యమయ్యాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో పట్టణ, మండల కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవ జాతరకు సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో జనవరి 5వ తేదీన నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవ జాతర సందర్భంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ, మున్సిపల్, రెవెన్యూ (ఎంఆర్ఓ), పోలీస్, ఫైర్ %డ% సేఫ్టీ, విద్యుత్ శాఖ, ఆర్ %డ% బి, వైద్య శాఖ మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు జాతరకు హాజరవుతారని, అందువల్ల భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పూర్తి భద్రతా చర్యలతో, శాంతియుతంగా, సౌహార్ద వాతావరణంలో జాతరను నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రత్యేకంగా మైక్ %డ% సౌండ్ సిస్టమ్, వీధి దీపాల ఏర్పాటు, సీసీటీవీ కెమెరాలు, త్రాగునీటి సౌకర్యం, ప్రత్యక్ష ప్రసారానికి ఎల్ఈడి స్క్రీన్లు, వైద్య శిబిరాలు, అంబులెన్సులు, తగిన పోలీస్ బలగాలు, అగ్నిమాపక భద్రత, అన్ని ప్రజా భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.భక్తులు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జాతరలో పాల్గొనేలా ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.

# కరడికొండ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

**ఉదయం న్యూస్ :దేవనకొండ డిసెంబర్ 26**

శుక్రవారం ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలంలోని కరడికొండ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఇన్ఛార్జ్ తెర్నేకల్ వెంకప్ప , రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ , దేవనకొండ మండల టీడీపీ కన్వీనర్ విజయ్ , ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బోయ సరోజ , కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇన్ఛార్జ్ తెర్నేకల్ వెంకప్ప మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం బలమైన అడుగులు వేస్తుందని తెలిపారు. రోడ్లు, త్రాగునీరు, సాగునీరు తదితర గ్రామీణ సమస్యలను దశలవారీగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు.



# రైతులను దెబ్బతీస్తున్న తుఫాన్లు !

మరో తుఫాన్ ద్విత్వాహ్ దూసుకుని వస్తోంది. అంది ఎంతటి బీభత్సం సృష్టిస్తుందో అన్న బెంగపట్టుకుంది.

తుఫాన్లు వచ్చినప్పుడల్లా రైతన్నలు వణుకుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఏ ఒక్క రైతుకు సక్రమంగా నష్టపరిహారం అందడం లేదు. అందుకే తుఫాన్లు వస్తున్నాయంటే రైతులకు కన్నీరు రావడంతో పాటు, కంటిమీద కునుకు లేకుండా పోతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊకదంపుడు ఉపన్యాసాలతో రైతులను ముంచేస్తున్నారు. అటు కేంద్రం ఆలస్యంగా సర్వే బృదాలను పంపడం, వారు లెక్కలు వేసి పంపే అరకొర సాయం ఎప్పుడో రైతుల ఖాతాల్లోకి పడుతుందో తెలియని దుస్థితి ఉంది. అందుకే ఇప్పుడు పంటలను త్వరగా అమ్ముకునే దుస్థితిలో ఉన్నారు. తుఫాన్ రానుందన్న హెచ్చరికలతో ధాన్యం నూర్పి అమ్మకాలు సాగిస్తున్నారు. తీరప్రాంతం ప్రకృతి విపత్తులకు శాశ్వత కేంద్రంగా మారింది. రైతులు, వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులతో పాటు వివిధ వృత్తులపై ఆధారపడే లక్షలాది మంది ప్రతి ఏటా ఏదో రకంగా నష్టపోతూనే ఉన్నారు. భౌగోళిక పరిస్థితుల కారణంగా సహజ విపత్తుల కడలిలో మనుగడ సాగించక తప్పని స్థితి దాపురించింది. ప్రతి ఏడాది రాష్ట్రంపై తుపాన్లు విరుచుకుపడుతున్నాయి. ఈ ఏడాది విరుచుకుపడిన మొంథా తుపాను కూడా తీరని నష్టాన్నే మిగిల్చింది. ఇప్పటికీ అనేకమందికి సరైన పరిహారం అందడం లేదు. ప్రభుత్వాలు ప్రకటించే సాయం అరకొరగా ఉంటున్నాయి. ఇటీవల నష్ట తీవ్రతను అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి రైతులు ఇదే విషయాన్ని వివరించారు. తుపాన్ల కారణంగా రాష్ట్రం తరచూ ప్రభావితమౌతోందని, ముందస్తు హెచ్చరికలు చేస్తున్నా, నష్టాన్ని నివారించలేకపోతున్నామంటూ కేంద్ర బృందానికి సిఎం చంద్రబాబు కూడా చెప్పారు. పెరిగిన సాంకేతికత కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించినప్పటికీ, పంట నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని అదుపు చేయడం సాధ్యం కావడం లేదు. పైగా వాతావరణ మార్పుల కారణంగా విపత్తుల తీరు కూడా మారింది. ఊహించని చోట, ఊహించని విధంగా గంటల తరబడి కుండపోతగా వర్షం కురవడం, వాగులు, వంకలు పొంగి అనూహ్య వరదలు చోటు చేసుకోవడం, విపరీతమైన వేగంతో గాలి వీచడం వంటి వైపరీత్యాలు సాధారణంగా మారుతున్నాయి. దీంతో నష్టం భారీగా పెరుగుతోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. నిజానికి మొంథా తుపాన్ ప్రభావం చాలా తీవ్రంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే రాష్ట్రంలోని 443 మండలాల్లోని 3,109 గ్రామాలు తుపాను బారినపడ్డాయి. దాదాపు 10 లక్షల మంది ప్రజలు తుపాను కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యారు. 1.11 లక్షల మంది నిరాశ్రయులైనారు. 1.61 లక్షల హెక్టార్లలో పంటలు నీట మునిగి, 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారు. ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టమూ ఉంది. అయితే, ప్రభుత్వం రూపొందించిన ఈ లెక్కల మీద కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలి మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో 6,384 కోట్ల రూపాయల నష్టం సంభవించినట్లు రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు రూపొందించిన నివేదికలో వ్యవసాయం, మత్స్యకార, చేనేత, పశుసంవర్ధక రంగాలతో పాటు విద్యుత్, రహదారులు, ఇళ్లు, విద్యా సంస్థలు తీవ్రంగా దెబ్బ తిన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. తక్షణ సాయంగా 2,622 కోట్ల రూపాయలు విడుదల చేయాలని, తీరప్రాంతంలో సముద్ర కోత నివారణ పనుల కోసం ఉప్పాడకు రూ.323 కోట్లు, విశాఖ సమీప ప్రాంతాలకు రూ.203 కోట్లు, శ్రీకాకుళం ప్రాంతానికి రూ.98 కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది. పంటల బీమా లేకపోవడంతో నష్టాన్ని ఉద్దేశపూర్వకంగానే తగ్గించి చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్యూమరేషన్ సమయంలో తమను విస్మరిస్తున్నారంటూ కౌలు రైతులు అనేకచోట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటే నష్ట తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉంది. గతంతో పోలిస్తే నష్టం అంచనా కోసం కేంద్ర బృంద త్వరగా పర్యటించి, అంచనాలు వేసినా అవి డబ్బురూపంలోకి వచ్చేది ఎప్పుడో చెప్పలేం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగానే స్పందించిది.



అయితే, ఇదొక్కటే చాలదు. కేంద్ర బృందం పర్యటించినంత మాత్రాన నిధులు ఇచ్చినట్లు కాదు. కష్టకాలంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలన్న చిత్తశుద్ధి కేంద్రానికి ఉండాలి. విపత్తుల సమయంలో నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించే వ్యవస్థ రావాలి. అత్యవసర సాయం కింద ఎంతో, కొంత నిధులు వెంటనే ఇచ్చేలా ఏర్పాటు చేయాలి. ఈ నేపథ్యంలో విపత్తు అంచనాలు లెక్కకట్టేందుకు వచ్చే కేంద్ర బృందం పర్యటన తరువాతైనా కేంద్రం ఉదారంగా స్పందించాలి. రాష్ట్ర ప్రభుత్వం అడిగిన తక్షణ సాయాన్ని వెంటనే విడుదల చేయడంతో పాటు, పూర్తిస్థాయి పరిహారాన్ని సాధ్యమైనంత త్వరగా విడుదల చేయగలగాలి. హుద్‌హుద్ తుపాన్ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యాన్ని రాష్ట్ర ప్రజలు మరచిపోలేదు. అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చూసుకోవాలి. అదే సమయంలో రైతులు, కౌలురైతులతో పాటు నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే! ఆ మేరకు అవసరమైతే కేంద్ర ప్రభుత్వంపై

# మాక్ అసెంబ్లీతో కనువిప్పు కావాలి

జగన్‌కు యనమల చురకలు

అమరావతి: విద్యార్థుల మాక్ అసెంబ్లీ జగన్‌కు కనువిప్పు కావాలని మాజీ స్పీకర్, టిడిపి నేత యనమల రామకృష్ణుడు అన్నారు. సభలో ప్రతిపక్షం ఎలా వ్యవహరించిందో చూసైనా వైకాపా అధినేత జగన్ నేర్చుకోవాలని యనమల రామకృష్ణుడు హితవు పలికారు. చిన్న పిల్లలైనా ఎలాంటి తాత్కాలిక, శాశ్వత బహిష్కరణలకు తావివ్వకుండా, ప్రజా సమస్యలను సభలోనే ప్రస్తావిస్తూ




బాధ్యతాయుతంగా వ్యవహరించారని గుర్తుచేశారు. కనీసం ఇప్పటికైనా జగన్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలన్నారు. సభ వెలుపల మాట్లాడటం కంటే, ప్రజాప్రతినిధిగా సభలో హాజరై చర్చించడం ముఖ్యమని ఇప్పటికైనా తెలుసుకోవాలని సూచించారు. లేదంటే త్వరలోనే అర్హత కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. బుధవారం అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా

# మంచికో లెక్క.. చెడుకో లెక్క... సోషల్ క్రెడిట్ సిస్టం




అదే చైనాలో చేసే ప్రతి తప్పునూ రికార్డు చేసి లెక్క తేల్చేస్తారు. ప్రభుత్వ ఉద్యోగం నుంచి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ దాకా ప్రతిదాంట్లో కొర్రీ పెట్టేస్తారు. వారి వివరాలను బహిర్గతం చేసి పరువును బజారుకీడ్చేస్తారు. తీసుకున్న లోన్లు, వాడిన క్రెడిట్ కార్డుల బిల్లులు సక్రమంగా కడుతున్నామా? అనేదానికి ఓ లెక్క ఉంది. అదే క్రెడిట్ స్కోర్. అది మన ఆర్థిక క్రమశిక్షణకు సూచిక. మరి వ్యక్తిగత క్రమశిక్షణకు కొలమానమేంటి? ఈ ప్రశ్న చైనాలో పాలకులకు వచ్చింది. అందుకే వాళ్లు ప్రజల వ్యవహారశైలికి కూడా స్కోర్ పెట్టేశారు. దీన్ని సోషల్ క్రెడిట్ సిస్టం అన్నారు. ఎవరైనా హత్యలు, దోపిడీలు, అవినీతి వంటి నేరాలు చేసిన వారిపై చైనా చట్టాల ప్రకారం అతి తీవ్ర చర్యలు ఉంటాయి. దీంతోపాటు పౌరులు ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండి తీరాలని భావించిన ఆ ప్రభుత్వం ఈ వ్యవస్థపై అనేక సంవత్సరాలు కసరత్తు చేసి 2020లో ఈ సిస్టంను కొలిక్కితెచ్చింది. సోషల్ క్రెడిట్ సిస్టమ్‌ను నేషనల్ డెవలప్‌మెంట్ అండ్ రిఫార్మ్స్ కమిషన్, పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా, సుప్రీం పీపుల్స్ కోర్టు నిర్వహిస్తాయి.

చైనాలో అడుగడుగునా ఉన్న హైటెక్ సీసీ కెమెరాలు ప్రతి ఒక్కరి కదలికలపై నిఘా వేసి ఉంచుతాయి. అందరి ఫేస్ డేటా ముందుగానే రికార్డు చేసి ప్రభుత్వం అధీనంలో ఉంటుంది కాబట్టి... ఎవరైనా, ఏదైనా తేడా చేస్తే వెంటనే దాన్ని ఫేస్ డేటాతో పోల్చి చూస్తారు. పోలీసులు, బ్యాంకులు, ఉద్యోగం చేసే సంస్థలు, అధికారిక వ్యవస్థల నుంచి కూడా వ్యక్తిగత డేటా తీసుకుంటారు. వీటన్నిటి ఆధారంగా స్కోర్ ఇస్తారు.

డేటా విశ్లేషణ నిరంతరం జరుగుతుంటుంది. అందుకే స్కోర్ శాశ్వతంగా ఒకేలా ఉండదు. వారి ప్రవర్తనను బట్టి మారుతూ ఉంటుంది. మంచి పనులు చేసినప్పుడు పెరగొచ్చు. వ్యతిరేక చర్యలకు పాల్పడితే తగ్గిపోవచ్చు. ఈ వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వ్యక్తిగతంగా తెలియపరుస్తారు. సోషల్ క్రెడిట్ స్కోర్ వల్ల ఎవరికి వారు అప్రమత్తంగా, బాధ్యతగా ఉంటారని చైనా పాలకులు భావిస్తున్నారు. అయితే దీనివల్ల వ్యక్తిగత స్వేచ్ఛకు తీవ్ర ఆటంకం కలుగుతోందని, పౌరహక్కులకు నష్టం జరుగుతోందన్న విమర్శలూ లేకపోలేదు.

### ఎలా ఉంటే... పైపైకి...

ప్రకృతి వైపరీత్యాల వంటి సమయంలో సాహసోపేతమైన పనిచేసి పది మందికీ ఉపయోగ పడితేస్థిరమైన ఆర్థిక స్థితి, క్రెడిట్ హిస్టరీ కలిగి ఉంటే

పేదవాళ్లకు సాయం చేసిన రికార్డు ఉంటేసోషల్ మీడియాలో ప్రభుత్వానికి మద్దతుగా పోస్టులు ఉంటే.. రక్తదానం చేసి ఉంటే..ఇరుగు, పొరుగు వాళ్లతో సహృదయంతో ఉండడం వల్ల కుటుంబంలో పెద్దవాళ్లను జాగ్రత్తగా చూసుకుంటున్న వారికి దానధర్మాలు, ఇతర సామాజిక కార్యక్రమాలకు నేతృత్వంవహిస్తే...

### ఏం చేస్తే... పాతాళానికి...

ట్రాఫిక్ ఉల్లంఘనలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే..ప్రభుత్వ వ్యవస్థలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు నిర్వహిస్తే.అమ్మ, నాన్నలను సక్రమంగా చూసుకోకుంటే...సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక పోస్టులుపెడితేఇంటర్‌నెట్ ద్వారా రూమర్లను వ్యాప్తిచేస్తుంటేచేసిన తప్పులకు పశ్చాత్తాపం లేకుండా ఉన్నవారికిసాంస్కృతిక హననం చేస్తుంటే...ఆన్‌లైన్ గేమ్స్‌లో మోసం చేస్తే..

### మంచి స్కోర్‌లు వస్తే...

విద్యా సంస్థల్లో సీట్లు, ఉద్యోగాల్లో ప్రాధాన్యంరుణాలు తేలిగ్గా పొందొచ్చుఅద్దె కార్లు, సైకిళ్లను డిపాజిట్ లేకుండానే తీసుకోవచ్చుజిమ్ ఉచితం ప్రజారవాణాలో ఛార్జీలు తక్కువఆసుపత్రుల్లో ముందు వరస. తక్కువ సమయంలోనే వైద్యం వేగంగా ఉద్యోగోన్నతిప్రభుత్వం కల్పించే గృహ సదుపాయాల్లో ప్రాధాన్యంకొన్ని రకాల పన్ను రాయితీలు

### తక్కువ స్కోర్ వస్తే...?

లైసెన్సులు, పర్మిట్ల జారీ ఆలస్యమవుతుందిహైస్పీడ్ రైళ్లు, విమాన ప్రయాణాల్లో నిబంధనలుబ్యాంకు రుణాలు తొందరగా రావుప్రభుత్వ ఉపాధి మార్గాలకు దారులు మూసుకుపోయినట్లేప్రైవేటు విద్యా సంస్థల్లోనూ ప్రవేశాలు కష్టమే.వారి ఐడీ నంబర్లను బ్లాక్ లిస్టులో పెట్టడం ద్వారా అందరికీ వీరి గురించి తెలిసేలా చేస్తారు.

# అమరావతిని అద్భుత రాజధానిగా నిర్మాణం

**భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను మరువలేం**

**అమరావతిలో స్వామి ఆలయానికి చంద్రబాబు శంకుస్థాపన**

**రెండుదశల్లో రూ.260 కోట్లతో నిర్మిస్తామని ప్రకటన**



అమరావతి: దేవతల రాజధాని అమరావతి అయితే... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం నిర్మించుకుంటున్న రాజధాని అంతలా ఉంటుందని అన్నారు. అన్ని అడ్డంకులు అధిగమించి ముందుకు సాగుతున్నామని అన్నారు.

రాజధానిలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం చంద్రబాబు గురువారం భూమి పూజ చేశారు. అనంతరం ఓం నమో వేంకటేశాయ అంటూ సీఎం చంద్రబాబు ఉపన్యాసాన్ని ప్రారంభించారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఈ యుగంలో ఏపీలో అవతరించారన్నారు. 2019లో ఆలయాన్ని నిర్మించాలని సంకల్పం చేశామని గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి పేరు పెట్టినప్పుడే వేంకటేశ్వర స్వామి తన ద్వారా సంకల్పించారని తెలిపారు. ఇక్కడి రైతాంగం 29 వేల మంది 33,000 ఎకరాల భూమిని స్వచ్ఛందం గా ఇచ్చారని.. వారిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. వారికి ఆ సంకల్పాన్ని వేంకటేశ్వర స్వామి కల్పించారన్నారు. కృష్ణానది తీరాన పవిత్రమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మితమైందని తెలిపారు. 1983లో తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. 2003లో ప్రాణదానం కార్యక్రమాన్ని స్విమ్స్‌లో ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. 'మా ఇంటి దైవం వేంకటేశ్వర స్వామి... మా ఇంటి నుంచి చూస్తే ఆయన నామాలు కనిపిస్తాయి' అని చెప్పుకొచ్చారు. ఎప్పుడూ కూడా వేంకటేశ్వర స్వామికి అప్రతిష్ట పాలు తెచ్చే పనిని చెయ్యనని.... ఎవరినీ చేయనివ్వనని స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి వద్దకు ఎప్పుడు వెళ్ళినా క్యూ లైన్‌లోనే వెళతానని తెలిపారు. ముఖ్యమంత్రిగా కాదు... భక్తుడిగా వెళతానని సీఎం అన్నారు. కొందరు తప్పులు చేస్తారని.. తప్పు చేసిన వారికి ఇంకో జన్మలో శిక్ష ఉంటుందను కుంటారని.. అయితే తప్పు చేస్తే మాత్రం వేంకటేశ్వర స్వామి ఈ జన్మలోనే శిక్షిస్తారన్నారు. గడచిన ప్రభుత్వం విధ్వంసం తప్ప మంచి చేసిన పరిస్థితులు లేవని విమర్శించారు. ఐదేళ్లు ఇక్కడ రైతులకు నరకాన్ని చూపించారన్నారు. వేంకటేశ్వర స్వామిని రైతులు నమ్ముకున్నారని.. న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేసిన ఈ ప్రాంత రైతులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ దేవాలయాన్ని రూ.260 కోట్లతో పూర్తి చేస్తామన్నారు. తిరుపతి ప్రాంగణం తరహాలోనే ఇక్కడ గుడిని నిర్మిస్తామని.. రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. దేవాలయాల నిర్మాణానికి దాతలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం, ఆనందం, సంపద ప్రతి ఒక్కరికి అందించాలని వేంకటేశ్వర స్వామి ప్రార్థిస్తున్నానని అన్నారు. దేవతల రాజధాని అమరావతి నమూనాగా ఈ అమరావతి ఉండాలని వేంకటేశ్వర స్వామిని కోరుతున్నట్లు తెలిపారు. రెండు దశల్లో రూ.260 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు జరగనున్నాయి. ఆలయ ప్రాకారం, మహా రాజగోపురం, మండపాలు, ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణం జరగనుంది. మాడ వీధులు, అన్నదాన కాంప్లెక్స్ తదితర నిర్మాణాలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. మొదటి దశలో రూ.140 కోట్లు వ్యయంతో వివిధ పనులు నిర్వహించనున్నారు. రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ మహాప్రాకారం నిర్మాణం జరగనుంది. ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్‌ల నిర్మించనుండగా.. వీటి నిర్మాణాలకు రూ.48 కోట్లు ఖర్చు చేయనున్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి నారాయణ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు. ఇందులో రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారాన్ని నిర్మిస్తారు.

2014-19 మధ్య తెదేపా ప్రభుత్వం శ్రీవారి ఆలయాన్ని రూ.185 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయగా 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా.. దానిని రూ.36 కోట్లకు కుదించింది.

# ప్రభుత్వ బ్యాంక్ శుభవార్త.. పెరిగిన వడ్డీ రేట్లు..



దిగ్గజ ప్రభుత్వ బ్యాంకుల్లో ఒకటి కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. తక్కువ కాల వ్యవధులపై వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు నిర్ణయం తీసుకుంది. ఇది డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు బ్యాంక్ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. మరి ఇప్పుడు ఏయే టెన్యూర్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

లీడింగ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. తన కస్టమర్లు సహా జనరల్ సిటిజెన్స్‌కు గుడ్‌న్యూస్ చెప్పింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు పెంచేసింది. రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై అదే విధంగా.. రూ. 2 కోట్ల నుంచి రూ. 10 కోట్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ పెరిగిన వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం 2023, డిసెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చింది. బ్యాంకు ఎక్కువ టెన్యూర్ ఉన్న కాల వ్యవధులపై కాకుండా.. తక్కువ (షార్టర్ పీరియడ్) ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌కు సంబంధించి వడ్డీ రేట్లు పెంచింది. వీటిల్లో ఏ కాలపరిమితులపై ఎలా వడ్డీ ఇస్తుందో మనం చూద్దాం. రూ. 2 కోట్ల కంటే ఎక్కువ వ్యవధి డిపాజిట్లపై.. 46 నుంచి 90 రోజుల టెన్యూర్ ఉన్న పై వడ్డీ రేట్లను 5.25 శాతానికి చేర్చింది. 91 రోజుల నుంచి 179 రోజుల వ్యవధి ఉన్న ఎఫ్‌డీలపై 6 శాతానికి పెంచడం విశేషం. 180 రోజుల నుంచి 210 రోజుల వరకు కాలవ్యవధి ఉన్న బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.25 శాతానికి ఇదే సమయంలో 211 రోజుల నుంచి ఏడాది లోపు వ్యవధి ఉన్న డిపాజిట్లపై 6.50 శాతానికి వడ్డీ రేట్లను చేర్చింది. ఏడాది టెన్యూర్‌పై 7.25 శాతం వడ్డీ రేటు అమలు చేస్తోంది.

రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్స్‌పై రెండేళ్ల వ్యవధి ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను పెంచింది. దీని కింద సూపర్ సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 7.75 శాతం, సాధారణ ప్రజలకు 7.25 శాతం వడ్డీ వస్తుంది. ఈ వడ్డీ రేట్లను ఇతర బ్యాంకులతో పోల్చి చూద్దాం.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అక్టోబర్ 1న చివరిసారిగా వడ్డీ రేట్లను సవరించింది. ఇక్కడ వారం నుంచి పదేళ్ల వ్యవధి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3 శాతం నుంచి 7.20 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం నుంచి 7.75 శాతంగా ఉంది. ఎస్‌బీఐలో వడ్డీ రేట్లు ఫిబ్రవరి 15 నుంచి స్థిరంగా ఉన్నాయి. అక్కడ జనరల్ పబ్లిక్‌కు 3 నుంచి 7.10 శాతం వడ్డీ రేట్లు ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ వస్తుంది. ఇక యెస్ బ్యాంకులో చూసినట్లయితే ఇక్కడ సాధారణ ప్రజలకు 3.25 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇక సీనియర్ సిటిజెన్లకు ఇది 3.75 శాతం నుంచి 8.25 శాతంగా ఉంది. నవంబర్ 21 న చివరిసారి ఈ వడ్డీ రేట్లను సవరించింది బ్యాంక్.

# తులం బంగారానికి లోన్ ఎంతొస్తుంది..



బ్యాంకులు బంగారంపై లోన్ ఇవ్వడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తాయి. బంగారం తాకట్టు ఉంటుంది కాబట్టి సురక్షితమైన లోన్‌గా పరిగణిస్తాయి. ఎమర్జెన్సీగా డబ్బులు అవసరమైనప్పుడు వేగంగా లోన్ మంజూరయ్యే మార్గాల్లో గోల్డ్ లోన్ ఒకటిగా చెప్పవచ్చు. అయితే, గోల్డ్ లోన్ తీసుకునే ముందే కొన్ని విషయాలు తెలుసుకోవాలి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై బ్యాంకులు ఎంత రుణం ఇస్తాయి? వడ్డీ రేట్లు ఎంతుండొచ్చు? ఎలాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి అనే అంశాలను ఓసారి తెలుసుకుందాం.

చిన్న వ్యాపారుల వద్ద బంగారాన్ని తాకట్టు పెట్టి లోన్ తీసుకోవడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండడమే కాకుండా, మీ బంగారానికి భద్రత కూడా తక్కువే. అందువల్ల బంగారంపా రుణాలను పొందేందుకు బ్యాంకు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలను ఎంచుకోవడం మంచిది. వీటిలో ప్రాసెసింగ్ ఫీ ఉంటుందని గుర్తుంచుకోవాలి.

10 గ్రాములకు ఎంత లోన్ ఇస్తారు?

సాధారణంగా బ్యాంకులు 18 క్యారెట్ల నుంచి 24 క్యారెట్ల బంగారాన్ని తాకట్టుగా పెట్టుకుని లోన్ ఇస్తాయి. బంగారం విలువ కట్టేటప్పుడు ఆభరణాలపై ఉండే రాళ్లు, డిజైన్లను పరిగణనలోకి తీసుకోరు. బ్యాంకులు, బంగారం విలువపై 60 శాతం నుంచి 90 శాతం వరకు లోన్ వస్తుంది. అయితే, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 10 గ్రాములు బ్యాంకులో తనఖా పెట్టాలనుకున్నప్పుడు గరిష్ఠం స్థాయిలో లోన్ ఇచ్చేందుకు బ్యాంకులు మొగ్గు చూపుతాయి. బంగారం విలువలో 90 శాతం వరకు లోన్ రావచ్చు. ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.140 వేల పైన ఉంది. 90 శాతం లోన్ ఇస్తే మీకు రూ.1200 వేల వరకు లోన్ వస్తుంది. అయితే, బంగారం రేటు రోజు రోజు మారుతుంది కాబట్టి మీరు తీసుకునే సమయంలో ఉన్న విలువ ఆధారంగా లెక్కించుకోవాల్సి ఉంటుంది. కొన్ని బ్యాంకులు 60 శాతమే ఇవ్వొచ్చు.

వడ్డీ రేట్లు.. బ్యాంకులు ఎన్‌బీఎఫ్‌సీలు బంగారు రుణాలపై 8 నుంచి 26 శాతం వరకు వడ్డీ రేట్లను వసూలు చేస్తుంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ బ్యాంకులు, వ్యవసాయ ఖర్చుల కోసం తక్కువ వడ్డీ రేటుకే బంగారు రుణాలు ఇస్తాయి. అయితే, రుణ గ్రహీతలు వారి పేరు మీద ఉన్న భూమి శిస్తు రశీదులు చూపెట్టాలి. ఇతర రుణాలపై బ్యాంకులు చక్రవడ్డీ వసూలు చేస్తాయి. బంగారు రుణాలపై సాధారణ వడ్డీ మాత్రమే వసూలు చేస్తాయి. రుణ బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లించకపోతే బ్యాంకులు వివిధ మార్గాల ద్వారా నోటీసులు పంపిస్తాయి. వాటికి గడువు తేదీలోగా స్పందించకపోతే బంగారాన్ని వేలం వేస్తాయి.

# రూ.4 లక్షల కోట్లు పెరిగిన సంపద!



దేశీయ బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు సోమవారం ఆరంభం నుంచే జోష్ లో కొనసాగుతున్నాయి. బాంబే ఎక్స్చేంజీ సూచీ సెన్సెక్స్ ఒక స్థాయిలో 1000 పాయింట్ల మేర పెరిగింది. కీలక రాష్ట్రాల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం మార్కెట్లలో జోష్ నింపినట్లు మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. సెన్సెక్స్ మధ్యాహ్నం 1 గంట సమయంలో 1033 పాయింట్లు పెరిగి 68,514 మార్క్ వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఇక నిఫ్టీ 50 ఇండెక్స్ సూచీ 317 పాయింట్లు లాభపడి 20,585 మార్క్ పై కొనసాగుతోంది. రూ.4 లక్షల కోట్లు.. స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో కొనసాగుతున్న క్రమంలో బీఎస్ఈలో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ కేవలం 15 నిమిషాల్లోనే రూ. 4.09 లక్షల కోట్లు పెరిగింది. ప్రస్తుతం మార్కెట్ విలువ రూ. 341.76 లక్షల కోట్లకు చేరింది. డిసెంబర్ 3వ తేదీన నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. సెన్సెక్స్‌లో ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్అండ్ టీ, ఎన్‌టీపీసీ, ఎయిర్ టెల్ టాప్ గెయినర్స్ గా ఉన్నాయి. దాదాపు 2 శాతానికిపైగా లాభపడ్డాయి. మరోవైపు.. ఎంఅండ్ఎం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ సైతం మంచి లాభాల్లో కొనసాగుతున్నాయి. నెస్లే మాత్రమే నష్టాల్లో ప్రారంభమైంది. ఇదే సమయంలో అదానీ గ్రూప్ కంపెనీల స్టాక్స్ 14 శాతం మేర పెరిగాయి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 14 శాతం, అదాని పవర్, అదానీ గ్రీన్ ఎనర్జీ 12 శాతం, అదాని ఎంటర్ ప్రైజెస్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ విల్మార్ 6- 8 శాతం మేర పెరిగాయి.

కారణాలు ఇవే.. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మూడింట్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది. మార్కెట్లు ఎక్కువల రాజకీయ స్థిరాత్వాన్ని కోరుకుంటాయని, మరోసారి మోడీ సర్కార్ వచ్చే సూచనలతో మార్కెట్లు దూసుకెళ్తున్నట్లు నిపుణులు పేర్కొన్నాయి. మరోవైపు.. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడం కూడా కలిసి వచ్చింది. యూఎస్ ఫెడరల్ బ్యాంక్ మరోసారి వడ్డీ రేట్ల పెంపు సూచనలతో ట్రెజరీ యీల్డ్స్ కనిష్ట స్థాయికి పడిపోయాయి. మరోవైపు.. శుక్రవారం రూ. 1,589 కోట్లు విదేశీ మదుపరులు ఇన్వెస్ట్ చేయడం కలిసొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధర 80 డాలర్ల కిందకు రావడం కూడా సానుకూలంగా మారినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# కొత్త సర్వీసులు.. ఫీచర్స్, బెనిఫిట్స్ ఇవే..

ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనితో ఇకపై సులభంగా పేమెంట్లు చేయొచ్చు. ఈ సర్వీసుల్ని ఉచితంగానే పొందొచ్చు కూడా. ఎస్‌బీఐకి దేశవ్యాప్తంగా కోట్లాది మంది కస్టమర్లు ఉన్న సంగతి తెలిసిందే.

దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంకు, అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన భారతీయ స్టేట్ బ్యాంక్.. తాజాగా తన కస్టమర్లకు శుభవార్త చెప్పింది. కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని వల్ల చాలా మందికి ఊరట కలుగుతుందని చెప్పొచ్చు. ఇంతకీ ఈ బ్యాంక్ ఏ సర్వీసుల్ని తీసుకొచ్చిందనేది మనం ఇప్పుడు చూద్దాం.

తాజాగా ఎస్‌బీఐ.. వర్చువల్ డెబిట్ కార్డు సర్వీసుల్ని అందుబాటులోకి తెచ్చింది. యోనో కస్టమర్లు ఇకపై ఈ సర్వీసుల్ని ఇప్పుడు ఇంటి దగ్గరి నుంచే పొందొచ్చు. యోనో యాప్ ద్వారా ఈ వర్చువల్ డెబిట్ కార్డును కూడా పొందొచ్చు. ఫిజికల్ డెబిట్ కార్డు కోసం బ్యాంకుకు వెళ్లే పని లేకుండానే.. ఆన్‌లైన్‌లో ఈజీగా వర్చువల్ డెబిట్ కార్డు వస్తుంది. ఈ డెబిట్ కార్డు ఎలా పొందాలి? దీనితో కలిగే బెనిఫిట్స్ ఏంటి.. అనేది తెలుసుకోవడం ముఖ్యం. ఆ వివరాల్ని ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ఎస్‌బీఐకి చెందిన యోనో యాప్ వాడుతున్నారా? ఈ యాప్‌తో తక్షణమే వర్చువల్ డెబిట్ కార్డు జనరేట్ చేసుకోవచ్చు. దాని




ద్వారా క్యాష్‌లెస్ ట్రాన్సాక్షన్స్ నిర్వహించుకోవచ్చు. అలాగే కాంటాక్ట్‌లెస్ పేమెంట్స్ కూడా చేయొచ్చు. ఇంకా కార్డు యూసేజ్ కస్టమైజ్ చేసుకోవచ్చు. లిమిట్ సెట్ చేసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. రూపే, వీసా, మాస్టర్ కార్డ్ ఆప్షన్లలో లభిస్తుంది. మీరు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ఈ వర్చువల్ డెబిట్ కార్డు వినియోగించుకోవచ్చు.

ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ క్షణాల్లో వస్తుంది. ఇ-కామర్స్ లావాదేవీల కోసం దీనిని ఉపయోగించుకోవచ్చు. కాంటాక్ట్ లెస్ పేమెంట్స్ చేసుకోవచ్చు. ట్రాన్సాక్షన్లను కూడా మొబైల్ ద్వారా చెల్లించవచ్చు. జీరో ఇష్యూయెన్స్ ఫీజు బెనిఫిట్ ఉంది. వార్షిక మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా లేవు. ఎకో ఫ్రెండ్లీగా ఉంటుంది. మీరు యోనో యాప్ ఉపయోగిస్తున్నట్లయితే.. ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ సేవలు పొందొచ్చు. ఎప్పుడు కావాలన్నా అప్పుడు ఈ సేవలు పొందే వీలుంటుంది. క్షణాల్లోనే కార్డును జనరేట్ చేసుకోవచ్చు.

# రాజస్థాన్ సీఎం రేసులో మరో 'యోగి'.. ఎవరీ బాబా?



రెండోసారి వరుసగా ఏ పార్టీకి అధికారం ఇవ్వని రాజస్థాన్ ఈ సంప్రదాయాన్ని మార్చాలనే పట్టుదలతో అన్నీ తానై కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపించి, తాను ప్రవేశపెట్టిన పథకాలే మళ్లీ అధికారాన్ని కట్టబెడతాయని అతి విశ్వాసంతో వెళ్లిన అశోక్ గెహ్లాట్ బొక్క బోర్లా పడ్డారు. సీఎం పదవిని కాపాడుకోడానికి ఆయన ఏడాది కాలంగా ఆయన చేసిన విన్యాసాలు అన్నీ ఇన్నీ కావు. ఆయన ఒంటెద్దు పోకడలే పార్టీని పుట్టి ముంచిందని అంటున్నారు.

సార్వత్రిక సమరానికి సెమీఫైనల్స్‌గా భావిస్తూ వచ్చిన శాసనసభ ఎన్నికల్లో హిందీ రాష్ట్రాల్లో కాషాయ జెండా రెపరెపలాడింది. మధ్యప్రదేశ్‌లో అధికారాన్ని నిలబెట్టుకున్న బీజేపీ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో కాంగ్రెస్‌ను గద్దె దించి ప్రభుత్వాలను ఏర్పాటు చేయబోతోంది.

రాజస్థాన్‌లో ఏ పార్టీ వరుసగా రెండోసారి అధికారంలోకి రాదనే సంప్రదాయం ఈసారి కూడా కొనసాగింది. అయితే, రాజస్థాన్‌లో ముఖ్యమంత్రిగా బీజేపీ ఎవరిని నియమిస్తుందనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సీఎం రేసులో పలువురు నాయకులు ఉండటమే దీనికి కారణం. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి వసుంధరా రాజే, బాబా బాలక్‌నాథ్, దియా కుమారి, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, అర్జున్ రామ్ మేఘవాలే పేర్లు వినిపిస్తున్నాయి. అయితే, ఉత్తర్ ప్రదేశ్ మాదిరిగా మరో యోగి పేరు తెరపైకి వచ్చింది. యోగి ఆఫ్ రాజస్థాన్‌గా పేరు తెచ్చుకున్న బాబా బాలక్‌నాథ్ ముఖ్యమంత్రి రేసులో ఉన్నారు. ఆయన తిజారా అసెంబ్లీ స్థానం నుంచి విజయం సాధించారు. 40 ఏళ్ల బాలక్‌నాథ్ 1984లో బెహ్రోడ్‌లోని ఓ గ్రామంలో యాదవ కుటుంబంలో జన్మించారు. రోహ్‌తక్‌లోని మస్తనాథ్ మఠానికి ఎనిమిదో మహంత్. బాలక్‌నాథ్ తరఫున ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం నిర్వహించారు. అయితే, బాలక్‌నాథ్ వివాదాలతోనూ వార్తల్లో నిలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి ఇమ్రాన్ ఖాన్‌తో పోటీని 'భారత్ – పాకిస్థాన్' మ్యాచ్‌తో పోల్చి వివాదంలో ఇరుకున్నారు. 'ఈ సమయం భారత్–పాకిస్థాన్ మ్యాచ్ లాంటింది.. కేవలం విజయం కోసమే తలపడటం కాదు.. ఓటింగ్ శాతం కూడా పెంచుకోవాలి'అన్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అల్వార్ ఎంపీ అయిన బాలక్‌నాథ్‌కు ఒకవేళ రాజస్థాన్ పగ్గాలు అప్పగిస్తే.. యోగి ఆధిత్యనాథ్ తర్వాత సీఎం పదవిని అధిష్ఠించిన రెండో సన్యాసి అవుతారు. సీఎం రేసులో మీరు ఉన్నారా? అన్న ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. 'మా ప్రధాని బీజేపీకి ప్రధాన ఆకర్షణ.. ఆయన నాయకత్వంలో మేము పని చేస్తూనే ఉంటాం. ముఖ్యమంత్రి ఎవరనేది కూడా పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. నేను ఎంపీగా సంతోషంగా ఉన్నాను.. సమాజానికి సేవ చేయాలనుకుంటున్నాను.. దానితో నేను చాలా సంతృప్తిగా ఉన్నాను' అని సమాధానం ఇచ్చారు. ఆయనతోపాటు రాజస్థాన్‌కు తొలి మహిళా ముఖ్యమంత్రిగా సేవలందించిన వసుంధర రాజే, జైపూర్ రాజకుటుంబానికి చెందిన దియా కుమారి కూడా సీఎం ఆశావహుల జాబితాలో ఉన్నారు. 2013లో బీజేపీలో చేరినప్పటి నుంచి దియా వరుసగా మూడుసార్లు సవాయ్ మాధోపూర్ నియోజక వర్గం నుంచి విజయం సాధించారు. తాను ప్రాతినిధ్యం వహిస్తోన్న నియోజకవర్గంలో ఆమె అనేక అభివృద్ధి పనులు చేపట్టి మంచి పేరు తెచ్చుకున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 5 లక్షల పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఎంపీగా గెలుపొందారు. వీరు మాత్రమే కాకుండా గజేం ద్ర సింగ్ షెకావత్, కిరోరీ మాల్ మీనా, సీపీ జోషీ కూడా ముఖ్య మంత్ర పదవిని ఆశిస్తున్న వారిలో ఉన్నారు.

## నిరాశకు గురిచేసిన ఫలితాలు

ఛత్తీస్‌గఢ్‌లో అధికారంలో ఉన్న సీఎం భూపేశ్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నట్లు కనిపించినా.. ఓటర్లు మాత్రం కాషాయ పార్టీకే స్పష్టమైన మెజారిటీ కట్టబెట్టారు. కాంగ్రెస్‌పై అవినీతి, నిరుద్యోగం వంటి అస్త్రాలతో బరిలోకి దిగి బీజేపీ వాటిని సరిగ్గా వాడుకుని సఫలీకృతమైంది. 2018లో 68 సీట్లతో కాంగ్రెస్ అధికారాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్.. ఈ ఎన్నికల్లో సగం స్థానాలకు పడిపోయింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోనూ ఆ పార్టీ పరిస్థితి దారుణంగా ఉంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ తప్ప మిగతా మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి ఊహించని పరాభవం ఎదురయ్యింది. ఈ ఎన్నికల్లో విజయం సాధించి వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవ్వాలని భావిస్తోన్న కాంగ్రెస్‌కు నిరాశను మిగిల్చాయి. మూడు రాష్ట్రాల విషయానికి వస్తే మధ్యప్రదేశ్‌లో అధికారం తమదేనని నమ్మకంతో ఉన్న కాంగ్రెస్‌కు అక్కడ ఫలితాలు ఆ పార్టీకి మింగుడపడటం లేదు. గత ఎన్నికల్లో బొటాబొటి మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్‌కు జ్యోతిరాదిత్య సింధియా ఝులక్ ఇచ్చారు. తన వర్గానికి చెందిన 21 మంది ఎమ్మెల్యేలతో కలిసి తిరుగుబాటు చేశారు. దీంతో 14 నెలల్లోనే కమల్‌నాథ్ సర్కారు కూలిపోగా.. మళ్లీ అక్కడ బీజేపీ అధికారం చేపట్టింది.



బీజేపీ కుట్రలతోనే తమ ప్రభుత్వం కూలిపోయిందని, ఈసారి స్పష్ట మైన మెజార్టీతో అధికారం చేపడ తామని కాంగ్రెస్ నాయకులు అతివిశ్వాసం ప్రదర్శించారు. కానీ, బీజేపీ వ్యూహాలకు హస్తం నేతలు చిత్తయ్యారు. అనూహ్యంగా కేంద్ర మంత్రులను, ఎంపీలను పోటీకి నిలిపి.. స్థానిక నేతల్లో ఉన్న విబేధాలను సమసిపోయేలా చేసింది. ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించే దిశగా అనేక హామీలు ఇచ్చింది. గోధుమలు కనీస మద్దతు రూ.2,700, ధాన్యానికి రూ. 3,100 కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చింది. ఆడపిల్లలకు పీజీ వరకూ ఉచిత విద్యను అందిస్తామని ప్రకటించింది. లాడ్లీ బెహ్నా పథకం కింద 450 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్న కమలం పార్టీ.. ఐదేళ్లపాటు పేదలందరికీ ఉచితంగా రేషన్ అందిస్తామని తెలిపింది. ఇవన్నీ కలిసి కాషాయ పార్టీ విజయానికి దోహదం చేశాయి. ఇక, రాజస్థాన్‌లో ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వాన్ని మార్చే సంప్రదాయం కొనసాగింది. కానీ, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ మధ్య వర్గపోరుకు కాంగ్రెస్ మూల్యం చెల్లించుకుంది. కాంగ్రెస్ సర్కారు చేపట్టిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం, ఆరోగ్య బీమా పథకం వంటి సంక్షేమ పథకాల వల్ల ప్రజల్లో సానుకూలత ఉన్నా.. వాటిని ఓట్లగా మలచుకోవడంలో ఆ పార్టీ విఫలమైంది. ఇక, వర్గపోరును బయటపడనీయ కుండా బీజేపీ తెలివిగా వ్యవహరించింది. ఆ విషయంలో కమలం పార్టీ సఫలమైంది.

# చెన్నైను వణికిస్తోన్న మిచౌంగ్..

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. వాయుగుండంగా బలపడి తుఫానుగా మారింది. ఇది గంటకు 14 కి.మీ. వేగంతో వాయువ్య దిశగా పయనిస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, బాపట్ల, చెన్నైకు తూర్పు-ఆగ్నేయంగా 180 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడుతుంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో దక్షిణ ఆంధ్ర, ఉత్తర తమిళనాడుకు ఆనుకుని డిసెంబర్ 4 మధ్యాహ్నానికి తీరానికి చేరువగా రానుంది. ఆ తర్వాత దిశ మార్చుకుని దాదాపు ఉత్తరం వైపు కదులుతుంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను తీవ్ర రూపం దాల్చింది. దీని ప్రభావంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరిల్లో గత రెండు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం తెల్లవారుజాము నుంచి కురుస్తున్న భారీ వర్షానికి చెన్నై నగరంలోని పలు ప్రాంతాలు నీటిమునిగాయి. రైల్వే సబ్‌వేల్లోకి నీరు చేరడంతో ముందజాగ్రత్తగా వాటిని మూసివేశారు. చెన్నై, చుట్టుపక్కల జిల్లాల్లో మరో 24 గంటలపాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న ఐఎండీ హెచ్చరికలతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమయ్యాయి. తాంబ్రం ప్రాంతంలో నీటిలో చిక్కుకున్న 15 మందిని ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కాపాడారు. బాసిన్ బ్రిడ్జ్, వ్యాసర్‌పాడి మధ్య 14వ నెంబరు వంతెనను అధికారులు మూసివేశారు. విద్యా సంస్థలతో పాటు న్యాయస్థానాలకు సెలవు ప్రకటించారు. అత్యవసరమైతే తప్పా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో పలు రైళ్లను దక్షిణ రైల్వే రద్దుచేసింది. చెన్నై-మైసూర్ శతాబ్ది, కోయంబత్తూర్- కోవై, కోయంబత్తూర్ శతాబ్ది, బెంగళూరు ఏసీ డబుల్ డెక్కర్, బెంగళూరు బృందావన్, తిరుపతి సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌ను సోమవారం రద్దు చేసినట్టు వెల్లడించింది. అలాగే, సబర్బన్ రైళ్లను కూడా రద్దు చేసినట్టు పేర్కొంది. చెన్నైలోని పలు లోతట్టు ప్రాంతాల్లోకి వర్షం నీరు చేరడంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది.





వలసరవాకం 154 మి.మీ. నుంగంబాకంలో 101 మీ.మీ., చోలింగన ల్లూరులో 125 మీ.మీ., కోడంబాకంలో 123 మీ.మీ., మీనంబాకంలో 108 మీ.మీ. వర్షపాతం నమోదైంది. కాంచీపురం, చెంగల్‌పట్టు, తిరువల్లూరు జిల్లాలను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. చెన్నైలోని కాంతూరు ప్రాంతంలో గోడ కూలి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. కిల్పాకం మెడికల్ కాలేజీ ఆస్పత్రి ఓపీ విభాగంలోకి వరద చేరింది. ముందుజాగ్రత్తగా మొత్తం 2,800 బస్సుల్లో కేవలం 600 మాత్రమే చెన్నై మెట్రో కార్పొరేషన్ తిప్పుతోంది. చాలా మంది సిబ్బంది విధులకు హాజరుకాలేదని అధికారులు వెల్లడించారు. దీంతో ప్రైవేటు వాహనాల్లో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అటు, కోయంబత్తూరు-చెన్నై మధ్య రెండు విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఇండిగో ప్రకటించింది. చాలా విమానాలను బెంగళూరుకు దారి మళ్లించారు. ఇప్పటి వరకు దాదాపు 11 విమానాలను దారి మళ్లించినట్లు తెలుస్తోంది.

# అధికారం దిశగా ప్రతిపక్షం



ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆదివారం మిజోరాంలో ఎన్నికల ఓట్ల లెక్కింపును ఈసీ సోమవారానికి వాయిదా వేసింది. వాస్తవానికి నిర్ణయించిన డిసెంబర్ 3న మిగతా నాలుగు రాష్ట్రాలైన తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లతో పాటు అక్కడ లెక్కింపు నిర్వహించాల్సి ఉంది. కానీ, పెద్ద సంఖ్యలో క్రైస్తవులున్న ఈశాన్య రాష్ట్రంలో ఆదివారానికి ఎంతో ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని, ప్రత్యేక ప్రార్థనలను దృష్టిలో ఉంచుకుని కౌంటింగ్‌ను వాయిదా వేయాలని పలువురు కోరారు. ఈశాన్య రాష్ట్రం మిజోరాంలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు మొదలుకాగా.. ప్రతిపక్ష జోరామ్ పీపుల్స్ మూమెంట్ ఆధిక్యం ప్రదర్శిస్తోంది. షెడ్యూల్ ప్రకారమే మిగతా నాలుగు రాష్ట్రాలతో కలిసి డిసెంబరు 3నే ఓట్ల లెక్కింపు చేపట్టాల్సి ఉంది. కానీ, క్రైస్తవులకు ఎంతో ప్రత్యేకమైన రోజున లెక్కింపు చేపట్టవద్దని కొన్ని వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని డిసెంబరు 4కు ఈసీ వాయిదా వేసింది. ప్రస్తుత ఫలితాల సరళిని బట్టి అధికార మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) దారుణంగా వెనుకబడింది. ఐజ్వాల్ ఈస్ట్ నుంచి బరిలో ఉన్న సీఎం జోరాంతంగ వెనుకంజలో ఉన్నారు. మిజోరాంలో వరుసగా రెండోసారి అధికార పార్టీకి ఓటర్లు పట్టం కట్టే సంప్రదాయం కొనసాగుతుంది. కానీ, ఈసారి ఆ సంప్రదాయాన్ని అధిగమించి లాల్దుహోమా నేతృత్వం లోని జోరామ్ పీపుల్స్ మూమెంట్ అధికారం దిశగా సాగుతోంది. మొత్తం 40 స్థానాలున్న మిజోరాంలో జెడ్‌పీఎం ఏకంగా 28 చోట్ల ఆధిక్యంలో ఉండగా... అధికార ఎంఎన్ఎఫ్ 8, బీజేపీ 3, కాంగ్రెస్ ఒక స్థానంలో ఆధిక్యంలో ఉన్నాయి. ఇక్కడ గతంలో ఒకే సీటు గెలుచుకున్న బీజేపీ ఈసారి మెరుగైన ఫలితాన్ని సాధించే అవకాశం ఉంది. సెర్చిపి నుంచి జెడ్‌పీఎం అధినేత లాల్దుహోమా ఆధిక్యంలో ఉన్నారు. కాగా, ఇండియా టుడే యాక్సిస్-మై ఇండియా ఎగ్జిట్ పోల్ తప్ప మిగతావ న్నీ అక్కడ హంగ్ వస్తుందని అంచనా వేశాయి. కానీ, ఇండియా టుడే సర్వే మాత్రం మిజోరంలో క్లీన్ స్వీప్ చేస్తుందని అంచనా వేసింది. ప్రస్తుతం ఫలితాలు కూడా దీనికి దగ్గరగానే ఉన్నాయి. సీట్లు, 7, కాంగ్రెస్ 2-4, బీజేపీ 0-2 సీట్లు సాదిస్తుందని అంచనా వేసింది. గత ఎన్నికల్లో జోరాం తంగ నాయకత్వంలోని ఎంఎన్ఎఫ్ 26 సీట్లు గెలుచు కుని కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేసింది. జెడ్‌పీ ఎం ఎనిమిది స్థానాల్లో విజయం సాధించగా, కాంగ్రె స్ దారుణ పరాజయం మూటగట్టుకుంది. 2013లో ఆ పార్టీ 34 స్థానాల్లో గెలవగా.. కేవలం 5 సీట్లతో సరిపెట్టుకుంది.



# నిన్న అదితి.. నేడు శ్రియా

నకిలీ వాట్సప్ క్రియేట్ చేసిన దుండగులు నటి అదితిరావు హైదరి పేరుతో ఇటీవల నకిలీ వాట్సప్ క్రియేట్ చేసి ఒక వ్యక్తి ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో నటి శ్రియ శరణ్ ఈ నకిలీ వాట్సప్ బారినపడ్డారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. అభిమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వాట్సప్ ఎవరిదో నాకు తెలియదు. దయచేసి ఇలాంటివారితో చాట్ చేసి మీ విలువైన సమయాన్ని వృథా చేసుకోకండి. ఇలా జరగడం నాకు బాధగా ఉంది. ఇది నేను కాదు.. ఈ నంబర్ నాది కాదు. దురదృష్టం ఏంటంటే.. ఈ వ్యక్తి నా సన్నిహితులను నేను కలిసి వర్క్ చేయనున్న వారికి మెసేజ్‌లు చేస్తున్నాడు. అందరూ అప్రమత్తంగా ఉండండి అంటూ శ్రియ తెలిపారు. తన పేరు, ఫొటో వినియోగిస్తూ ఓ వ్యక్తి ఫొటోగ్రాఫర్లను మోసం చేస్తున్నాడని, అలాంటి ఫేక్ అకౌంట్ నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ నటి అదితిరావు హైదరి ఇటీవల విజ్ఞప్తి చేశారు. 'నా పేరుతో పాటు ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టుకొని.. ఫొటోషూట్స్ పేరిట పలువురు ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేస్తున్నట్టు తెలిసింది. ఫొటోషూట్ లాంటి వాటికోసం ఎవరినైనా కాంటాక్ట్ అవ్వాలన్నా.. నేను వ్యక్తిగత ఫోన్ నంబరు వాడను. నా టీమ్ ద్వారానే వారిని సంప్రదిస్తుంటా. ఒకవేళ మీకు ఇలాంటి మెసేజ్‌లు వస్తే.. మా ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తెలియజేయండి' అని పేర్కొన్నారు.




# వారణాసి నుంచి రణకుంభ పాట విడుదల

దిగ్గజ దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం వారణాసి. ఈ సినిమాకు కేఎల్ నారాయణ నిర్మాతగా వ్యవవహరిస్తుండగా ఎంఎం కీరవాణి సంగీత అందించబోతున్నాడు. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కుంభ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఇటీవలే ఈ మూవీ గ్లోబ్ ట్రాటర్ పేరుతో ఈవెంట్‌ను జరుపుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇందులో పాడిన పృథ్వీరాజ్‌కి సంబంధించిన 'రణ కుంభ' పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 'ప్రళయం ప్రళయం' అంటూ సాగే ఈ పాట గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది.

'వారణాసి' సినిమాకు సంబంధించి ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో గ్లోబ్ ట్రాటర్ అనే పేరుతో ఈవెంట్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుక మొదట ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో మాత్రమే స్ట్రీమింగ్ అయ్యింది. అయితే తాజాగా ఈ వేడుకకు సంబంధించిన మొత్తం వీడియోను చిత్రబృందం యూట్యూబ్ వేదికగా వదిలింది.






# ఆంధ్రా కింగ్ తాలూకా ట్రైలర్ విడుదల

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా దర్శకుడు పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే ఈ చిత్రంలో రామ్.. ఒక సూపర్ స్టార్‌కి వీరాభిమానిగా కనిపించనున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర గారు పోషించిన 'ఆంధ్రా కింగ్' పాత్రకు రామ్ ఎంతటి డైహార్డ్ ఫ్యాన్ అనే అంశాన్ని ట్రైలర్ హైలైట్ చేసింది. రామ్ పోతినేని ఎనర్జీ, మాస్ డైలాగ్స్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ వంటి ప్రముఖ

## ప్రేమంటే మూవీ వేడుకల్లో
# సుమ గానం

ప్రియదర్శి, ఆనంది జంటగా నటించిన చిత్రం 'ప్రేమంటే' . నవనీత్ శ్రీరామ్ తెరకెక్కించారు. రానా దగ్గుబాటి సమర్పణలో పుస్కూర్ రామ్ మోహన్‌రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. సుమ కనకాల కీలక పాత్ర పోషించారు. ఈసినిమా నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో లవ్ ట్రాటర్ పేరుతో వేడుక నిర్వహించారు. ఇందులో సుమ ఈ సినిమా నిర్మాతకు ఒక పాటను అంకితం చేశారు. 'అగ్గిపుల్లలాంటి ఆడపిల్ల నీవు..' అంటూ పాట పాడి సందడి చేశారు.




# 24ఏళ్లు పూర్తి చేసుకున్న అమృతం సీరియల్

తెలుగు టీవీ చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిన కామెడీ సిట్‌కామ్ 'అమృతం' ప్రసారమై 24 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో అభిమానులు, సినీ ప్రముఖులు ఈ సీరియల్ జ్ఞాపకాలను పంచుకుంటూ పోస్టులతో సందడి చేస్తున్నారు. 2001 నవంబర్ 18న జెమిని టీవీలో ప్రారంభమైన ఈ సిట్‌కామ్ 2007 నవంబర్ 18 వరకు విజయవంతంగా ప్రసారమైంది. ఆరు సంవత్సరాలలో దాదాపు 313 ఎపిసోడ్‌లతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. 'అమృతం' కేవలం కామెడీ సీరియల్ మాత్రమే కాదు మధ్య తరగతి జీవితంలోని సమస్యలు, ఆశలు, నిరాశలను హాస్యం రూపంలో అద్దం పట్టించింది. ప్రముఖ నిర్మాత, రచయిత గుణ్ణం గంగరాజు ఈ హాస్య ధారావాహికను సృష్టించి, నిర్మించగా.. అమృతం పాత్రలో శివాజీ రాజా, నరేష్, హర్షవర్ధన్ కాలానికి అనుగుణంగా నటించారు. అంజి పాత్రలో గుండు హనుమంతురావు నటించగా.. సర్వం పాత్రలో వాసు ఇంటూరి, అప్పాజీ పాత్రలో శివన్నారాయణ నరిపెద్ది నటించి మెప్పించారు.



# మరో వివాదంలో నటుడు ధనుష్

టీవీ నటి మాన్యా ఆనంద్ సంచలన వ్యాఖ్యలు

నిత్యం ఏదో ఓ వార్తలో ప్రధానంగా నిలిచే తమిళ స్టార్ హీరో ధనుష్ పై మరో కొత్త వివాదం రేగింది. ఈసారి ప్రముఖ టీవీ నటి మాన్యా ఆనంద్ చేసిన సంచలన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించిన విషయాలు ఇప్పుడు తమిళ సినీ పరిశ్రమలో పెద్ద కలకలం రేపుతున్నాయి.వివరాల్లోకి వెళితే.. ధనుష్ హీరోగా చేస్తున్న ఓ సినిమాలో ముఖ్యమైన పాత్ర ఇస్తామని చెప్పి ఆయన మేనేజర్ శ్రేయాస్ తనను సంప్రదించాడని, నేను కూడా 'ఒక మంచి అవకాశం వస్తుందని నిజంగా నమ్మాను. కానీ రోజులు గడిచేకొద్దీ వాళ్లు అడిగిన మాటలు, ప్రవర్తన చూసి నేను షాక్ అయ్యానని పేర్కొంది. 'పాత్ర కోసం కొన్ని కమిట్‌మెంట్‌లు ఇవ్వాలి' అని సూచిస్తూ, ధనుష్‌తో 'అడ్జస్ట్మెంట్' చేయాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆమె ఆరోపించింది. వారి అసలు ఉద్దేశం త్వరగానే తెలుసుకుని నేను జాగ్రత్త పడ్డానని కానీ పాత్ర కోసం మహిళలపై ఇలాంటి ఒత్తిడి తేవడం చాలా తప్పని మాన్యా ఇంటర్వ్యూలో తెలిపింది. ఆ విషయం నన్ను తీవ్రంగా కలచివేసిందని వివరించింది. ఇంకా మాన్యా మాట్లాడుతూ..ఇలాంటి ఒత్తిళ్లు, 'అడ్జస్ట్మెంట్' పేరుతో జరిగే అనైతిక డిమాండ్లు చిత్రపరిశ్రమలో ఇంకా కొనసాగుతున్నాయని, కొత్తగా వచ్చే నటీమణులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు భయంతో బయట పెట్టలేరని, ఈ విషయాలు బహిరంగంగా చెప్పడానికి చాలా ధైర్యం కావాలని, తనలాంటి వారు మాట్లాడితేనే మార్పు వస్తుందని ఆమె అన్నారు. అయితే.. అమె ఈ ఘటన ఎప్పుడు జరిగింది, ఏ సినిమా విషయంలో చోటు చేసుకున్నది, ఇప్పుడే ఎందుకు బయట పెట్టిందనే విషయాలు మాత్రం చెప్పలేదు.

అయితే అయితే ధనుష్, లేదా ఆయన టీమ్, మేనేజర్ శ్రేయాస్ ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదు. అయితే.. వైరల్‌గా మారిన ఈ వివాదంపై అరోపణలు చేసిన నటి మాన్యా ఆనంద్ స్పందించి ఇన్స్టాలో ఓ న్యూస్ షేర్ చేసుకుంది. నా ఇంటర్వ్యూ అధారంగా చాలా ఛానళ్లు ధనుష్‌పై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయని స్పష్టం చేసింది. దయచేసి ఒరిజినల్ వీడియోను చూసి ఓ నిర్ణయానికి వచ్చి మట్లాడండి అని కోరింది. నన్ను సంప్రదించిన వ్యక్తి తన పేరు శ్రేయాస్ అని చెప్పుకుంటూ సినిమాకి అవకాశాలు ఇస్తానని మాట్లాడిన వ్యక్తి నిజమైనవాడు కాకపోవచ్చని నేను ఆ వీడియోలో స్పష్టంగా పేర్కొన్నానని, ఆ నంబర్‌ను ధనుష్ సర్ టీమ్‌కు పంపించి నిజానిజాలు తెలుసుకుంటానని కూడా చెప్పానని వివరించింది. అందరూ దయచేసి తప్పుడు వార్తలు వైరల్ చేయవద్దని

వేడుకుంది..ట్రోలింగ్, వైరల్ చేసే ముందు ఒరిజినల్ వీడియోను చూడండి అని కోరింది. మాన్య గతంలో తెలుగులో జెమిని టీవీలో వచ్చిన భాగ్య రేఖ అనే సీరియల్‌లోనూ నటించింది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.